## కేటీఆర్ ప్రతి సంవత్సరం ఏదో ఒక నెలలో వస్తారు

-కచ్చితంగా వచ్చిన ప్రతిసారి కనీసం రూ.1000 కోట్ల అభివృద్ధికి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు : మంత్రి పువ్వాడ



2వ పేజీలో...


# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

బుధవారం 27, సెప్టెంబర్ 2023 | 16 పేజీలు




## సింగరేణిలో ఎన్నికలు నిర్వహించాల్సిందే

హైకోర్టు ఆదేశాలు

ప్రస్తుత పరిస్థితుల్లో నిర్వహించలేమంటున్న యాజమాన్యం

**కొత్తగూడెం, ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థలో కార్మిక సంఘాలకు ఎన్నికలు నిర్వహించి తీరాల్సిందేనని హైకోర్టు తీర్పు నిచ్చింది. కాగా ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికలు నిర్వహించలేమని సింగరేణి యాజమాన్యం డివిజన్ బెంచ్‌ను కోరనుంది. ప్రస్తుతం రాష్ట్ర శాసన సభ ఎన్నికలు సమీపించిన దరిమిలా అక్టోబర్ మొదటి వారంలోనే ఈసి పర్యటించే తేదీలు ఖరారు అయినందు వల్ల ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందన్న అత్రుతతో యాజమాన్యం ఈ మాట చెబుతుంది. సింగరేణి ఎన్నికలు నిర్వహించాలంటే ఎన్నికల నిర్వహణ కోసం ఉపాధ్యాయులు, బొగ్గు గనుల ప్రాంతంలో శాంతి భద్రతల కోసం పోలీసులు అవసరం ఉంటుంది.



2 లో..

## వ్యవసాయ కూలీలపై పిడుగు



8మందికి గాయాలు

ఇద్దరి పరిస్థితి విషమం

తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెంలో ఘటన



2 లో..

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త ః**

రోజువారి వ్యవసాయ కూలి పనులకు వెళ్తే గాని పూట గడవని నిరుపేదలు పిడుగుపాటుకు గురి కావటంతో వారి కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన మద్ది వీరయ్య అనే రైతు వ్యవసాయ భూమిలో మిర్చి పంటలో అదే గ్రామానికి చెందిన సుమారు 8 మంది వ్యవసాయ కూలీలకు కలుపు తీస్తుండగా మధ్యాహ్నం భారీ వర్షం కురవటంతో ఒక్కసారిగా కూలీలంతా దగ్గరలో ఉన్న వేప చెట్టు కిందకు వెళ్ళారు. అదే సమయంలో ఒక్కసారిగా పెద్ద శబ్దంతో పిడుగు పడటంతో కూలీలంతా సొమ్మసిల్లిపోయారు. దగ్గర్లో ఉన్న

## యూనిట్ లోపంతోనే.. క్రషింగ్ నిలిచిందా ?



2వ పేజీలో...

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

కుళ్ళిన పామాయిల్ గెలలను గానుగ ఆడకూడదని ఆయిల్‌పాం చట్టంలోనే ఉన్న విషయం అందరికీ తెలిసిందే. కానీ అశ్వారావుపేట ప్రాసెసింగ్ యూనిట్లో పాడయిన 1000 టన్నులకు పైగా ఎఫ్ఎఫ్‌బి విషయంలో మేనేజ్‌మెంట్ ప్రత్యేక ఏర్పాట్లేవీ చేసే పరిస్థితి లేదు. ఈ సరుకుని ఆరోగ్యకరమైన ఫ్రెష్‌ఫ్రూట్‌బంచెస్‌తో కలపకుండా విడిగా క్రషింగ్ చేయగలిగే యంత్రాంగం వీరివద్ద లేకపోవడమే అందుకు కారణం. అసలే మిల్లు సామర్థ్యం తక్కువ. తక్కువ అంటే ఎరైవల్స్ ఒకేసారి వచ్చిమీద పడిపోవడంతో, ఇక్కడ తడబాటు తప్పలేదు. ఏం చేయాలో తెలియక పేరుకు పోయిన నిల్వలను నిర్ణీత సమయంలో ప్రాసెస్ చేయలేక నిర్వాహకులు అవస్థలు పడిన మాట యదార్థం. ఐతే ఈ పర్యవసానం ఎంత దూరం పోతుందో ఫెడరేషన్‌కి తెలియక కాదు. తెలిసినా ఏమీ చేయలేని నిస్సహాయత.

కుళ్ళిన పామాయిల్ గెలల్లో కొవ్వెక్కువ

ఈ నూనెలు ప్రాణాలు తీస్తాయి

అయినా గానుగ ఆడేస్తున్నారు

క్రూడాయిల్ ధరలు పతనమవుతాయి

ప్రభాతవార్త దెబ్బకు ఛలో అప్పారావుపేట

ముందస్తు సమాచారం లేక రైతుల అవస్థలు

## గణేష్ నిమజ్జనానికి.. ఏర్పాట్లు పూర్తి



**ఖమ్మం క్రైం, ప్రభాతవార్త**

వినాయక నిమజ్జనం కోసం కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాట్లతో పాటు ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు పోలీస్ కమిషనర్ విష్ణుఎస్ వారియర్ తెలిపారు. గణేష్ నిమజ్జనం కోసం నగరంలోని కాల్వ వొడ్డు సమీపంలోని మున్నేరు, ప్రకాశ్‌నగర్ శివారు ప్రాంతంలోని మున్నేరు వాగు వద్ద గణేష్ విగ్రహాల నిమజ్జనం ఏర్పాట్లను చేపట్టారని తెలిపారు. ట్రాఫిక్ ఆంక్షల

8మంది ఏసీపీల పర్యవేక్షణలో భద్రతా ఏర్పాట్లు

నేడు ఖమ్మంలో ట్రాఫిక్ ఆంక్షలు

పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్

2 లో..



## ఓటర్ జాబితాలను పకడ్బందీగా రూపొందించాలి

9లో...

ఎలక్టోరల్ రోల్ పరిశీలకులు, చీఫ్ రేషనింగ్ అధికారిణి బాల మాయాదేవి

## వలపు వల

ఈ కిలేడీతో తస్మాత్ జాగ్రత్త

**భద్రాచలం క్రైం, ప్రభాతవార్త**

భద్రాచలం పట్టణంలో ఒక కిలేడీ పలువురిని



8లో...

## సింగరేణిలో ఎన్నికలు నిర్వహించాల్సిందే

### (మొదటి పేజీ తరువాయి..)

ఈ నేపథ్యంలో శాసన సభ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల సిబ్బందిని పోలీసు సిబ్బందిని కేటాయించలేమని, జిల్లాల నుంచి తమకు సంకేతాలు వస్తున్నాయని యాజమాన్యం ప్రకటిస్తుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఎన్నికలు నిర్వహించడం ఇబ్బందని కార్మిక సంఘాలు సైతం భావిస్తున్నారు. ఎన్నికలు నిర్వహించే వరకు రిజిస్టర్ కార్మిక సంఘాలను సమాన స్థాయిలో చూస్తున్నామని యాజమాన్యం ప్రకటిస్తుంది.

**ఎట్టి పరిస్థితుల్లో ఎన్నికలు నిర్వహించాల్సిందే...హైకోర్టు ఆదేశాలు**

గత నాలుగున్న సంవత్సరాలుగా గుర్తింపు సంఘం ఎన్నికలు లేకపోవడంతో కార్మికులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని బొగ్గు గని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నారు. ఎన్నికల ప్రకియను వెంటనే ప్రారంభించాలని యాజమాన్యాన్ని ఆదేశిస్తూ గతంలో ఇచ్చిన ఆదేశాలను వారు గుర్తు చేస్తున్నారు. కార్మిక యూనియన్ తరుపున న్యాయవాదులు వాధిస్తున్నారు. వరుస పండగుల, అసెంబ్లీ ఎన్నికల మీటింగ్స్ తదితర పనుల వల్ల ఎన్నికలను నిర్వహించలేకపోతున్నామని, అక్టోబర్ లోగా ఎన్నికలు నిర్వహించాలన్న గత ఉత్తర్వులను వాయిదా వేయాలన్న సింగరేణి యాజమాన్య అఫిడవిట్‌ను హైకోర్టు కొట్టేసినట్లుగా కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. గత కొన్నేళ్లుగా ఎన్నికలను తప్పించుకోవడానికి యాజమాన్యం వివిధ సాకులు చూపడాన్ని ధర్మాసనం తప్పుబట్టినట్లుగా నాయకులు తెలటిపారు. మరో వైపు నేడు డిప్యూటీ చీఫ లేబర్ కమీషనర్ సమక్షంలో సింగరేణి కార్మిక సంఘాలు, సింగరేణి యాజమాన్యం మధ్య చర్చలు జరుగనున్నాయి. ఇందులో ఎన్నికల నిర్వహణపై ఓ క్లారిటీ రానుంది. రాష్ట్ర ప్రభుత్వం సహకరించి, ఎన్నికల నిర్వహణకు రెవెన్యూ ఉద్యోగులు, భద్రతా సిబ్బందిని నియమిస్తూ ముందు ప్రకటించిన విధంగా అక్టోబర్ 28న ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. హైకోర్టు ఇచ్చిన తాజా తీర్పుతో అక్టోబర్ నెలలోపు సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని ఐదు జాతీయ సంఘాలు ఎఐటియుసి, బిఎంఎస్, హెచ్ఎంఎస్, ఐఎన్‌టియుసి, సిఐటియు నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఎన్నికలు ఎప్పుడైనా సిద్ధమేనంటున్న టిబిజికెఎస్ దాట వేసే ధోరణితో అవలంబిస్తుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆరు జిల్లాలో 12 ప్రత్యేక్షంగా, పురోక్షంగా మరో 12 మొత్తం 25 అసెంబ్లీ స్థానాలకు సింగరేణి కార్మిక కుటుంబీకుల ప్రభావం ఎన్నికలపై ఉంటుందని అధికార పక్షం అంఛనా వేస్తోంది. గతంలో ఇక్కడ జరిగిన 11, 12 స్థానాల్లో కాంగ్రెస్సే అధికంగా అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకోగా, బిఆర్ఎస్ పార్టీ కేవలం మూడు స్థానాలను గెలుచుకుంది. తెలుగుదేశం, ఆలిండియా పార్వర్డ్ బ్లాక్ సైతం ఒక్కొక్క స్థానాన్ని గెలుచుకుంది. కాంగ్రెస్, టిడిపి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌లో గెలిచిన వారందరినీ కారు ఎక్కించుకున్నప్పటికీ సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియాలో ఎన్నికలకు రావడానికి అధికార పార్టీ వెనుకా ముందు చూస్తుంది. సింగరేణి ఎన్నికల్లో టిబిజికెఎస్ గెలవకపోతే ఆ ప్రభావం రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై పడుతుందని అధికార పార్టీ నాయకులు అంఛనా వేస్తున్నారు. అందుకోసమే ఎన్నికలు సాగనివ్వకుండా అడ్డుపుల్లలు వేస్తున్నారని ప్రతిపక్ష కార్మిక సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా యాజమాన్యం డివిజన్ బెంచ్‌కు మరోసారి అప్పీలు చేసుకుంటే మరికొంత సమయం కాలయాపన జరిగే పరిస్థితులు కనిపిస్తున్నాయి. రాష్ట్ర శాసన సభ ఎన్నికలకు ముందు సింగరేణి ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సాహసించడం లేదని బహిరంగంగానే కార్మికులు, జాతీయ కార్మిక సంఘాల నాయకులు అంటున్నారు.

## యూనిట్ లోపంతోనే క్రషింగ్ నిలిచిందా ?

ఐతే అశ్వారావుపేట ప్యాక్టరీలో కేవలం వారం రోజుల వ్యవధిలో 1000 టన్నులకు పైగా నిల్వలు పేరుకుని, పాడైపోవడానికి మిషన్ లో ఏర్పడ్డ అంతరాయమే కారణమని మరో వైపునుంచి తెలుస్తున్నది. ఇంతకుముందే చెప్పుకున్నట్లు ఏటా కోటానుకోట్లు పెట్టి మరమ్మతులు-లేదా మైంటెనెన్స్ పేరుతో హడావిడి చేస్తుంటారు కదా. అలాంటప్పుడు సీజన్ నెత్తిమీదికొచ్చి యూనిట్ నిరంతరం పనిచేయాల్సిన పరిస్థితుల్లో, ఇలా అంతరాయాలు ఎదురవ్వడానికి కారణాలేంటో ఇందులోని లోగుట్టేమిటో రైతులకు తెలియజేయాల్సిన బాధ్యత యాజమాన్యం మీద ఉన్నది. రాష్ట్రమంతా తోటలు, ఫ్యాక్టరీలు విస్తరించేస్తున్నామంటూ ప్రకటనలు గుప్పించే వీరు..,ఒకవేళ ఫ్యాక్టరీలో మరమ్మతు వస్తే.,ఓ రెండు రోజులు గెలల కటింగ్ ఆపమని రైతులకు చెప్పుకునే కనీస ప్లానింగ్ ఎందుకు లేకుండా పోయిందనే ప్రశ్నలు కూడా వస్తున్నాయి. అశ్వారావుపేట యూనిట్‌లో రోజుకి 600 టన్నుల గానుగ సామర్థ్యం ఉన్నది. ఈ స్టాగ్నేషన్ పెద్ద సమస్యకాదు. ఇలా కుళ్ళపెట్టాల్సిన అవసరం కూడా లేదు. ఇది నిర్లక్ష్యమందామా ? ఓ ప్రణాళిక లేకుండా యూనిట్‌ని నడుపుతున్నారందామా ? ఈ రెంటిలో ఇప్పుడు ఏమనునకున్నా లాభం లేదు.

**కుళ్ళిన గెలల్లో కొవ్వు శాతం అధికం :**

కుళ్ళిన పామాయిల్ గెలల్లో "ఎఫ్ఎఫ్ఎ" అంటే "ఫ్రీ ఫ్యాటీ ఏసీడ్స్" అధికంగా ఉంటాయి. దీన్ని గానుగ ఆడితే వచ్చే క్రూడాయిల్‌లో కూడా దీని శాతం అధికంగా ఉంటుంది. అందువల్ల ఈ సిపిఓ ని ట్రేడర్లు కొనుగోలు చేయడానికి ఒక పట్టాన ముందుకు రారు. ఐదారేళ్ళ క్రితం హైద్రాబాద్‌లోని "విజయ అయిల్స్" వారు ఇలా ఎఫ్ఎఫ్ఎ అధికంగా ఉన్న ఆయిల్‌ని కొనుగోలు చేయడం, దానిపై రాష్ట్రవ్యాప్తంగా పెద్దదుమారం రేగడం పాఠకులకు గుర్తుండే ఉంటుంది. "విజయ వారి మాయాబజార్" శీర్షికతో ఈ సంఘటనను మేము ప్రముఖంగా ప్రచురించడ్కం జరిగింది కూడా. కొందరు ఫెడరేషన్ పెద్దల కూసాలు కదిలాయి. వాస్తవానికి మనం తినే వంటనూనెల్లో (రిఫైండ్ ఎడిబుల్ ఆయిల్స్) ఫ్రీ ఫ్యాటెడ్ ఏసీడ్ శాతం ఎట్టిపరిస్థితుల్లోనూ 0.5శాతానికి (ప్రతీ టన్ను తూకాన్ని ప్రమాణంగా తీసుకుంటారు) మించి ఉండకూడదు. అలా ఉంటే కనుక వినియోగదారులకు క్యాన్సర్ సోకుతుంది. అందువల్ల కుళ్ళిన పామాయిల్ గెలలనుంచి క్రూడాయిల్ తీస్తే అందులో ఈ ప్రమాదకర కొవ్వు అధికంగా ఉండి.,ధరలు తగ్గడమే కాదు ఓఈఆర్ కూడా పడిపోతుంది. తదనుగుణంగా రైతులకు ఇవ్వాల్సిన ఎఫ్ఎఫ్‌బి ధరలూ అదే నిష్పత్తిలో పతనమవుతాయి. ఇందులో ఇంత కథ ఉంది. మరి పాడైపోయిన గెలలను అశ్వారావుపేటలో ఏవిధంగా ప్రాసెస్ చేస్తారో ఈ నష్టనివారణకు వారు ఏవిధమైన మార్గాలు వెదుకుతున్నారో నిర్వాహకులు చెబితే తప్ప మనకు తెలియదు.

**ప్రభాతవార్త దెబ్బకు ఛలో అప్పారావుపేట:**

అశ్వారావుపేట ప్రాంగణంలో నిల్వలు పేరుకుపోయి సరుకు పాడైపోతున్నదంటూ మంగళవారం ప్రభాతవార్త ప్రముఖంగా ప్రచురించడంతో, యాజమాన్యం చేతులు కాలాక అయినా ఆకులు పట్టుకున్నది. ఈరోజు ఉదయం నుంచి ఈ యూనిట్‌లో రైతుల గెలలను తీసుకోవడం అర్ధాంతరంగా ఆపేసి, దమ్మపేట లోని అప్పారావుపేట ఫ్యాక్టరీకి మళ్ళించింది. ముందస్తు సమాచారం లేకపోవడంతో, రైతులు తమ ఉత్పత్తులను అశ్వారావుపేట ప్యాక్టరీకి తీసుకువెళ్ళాకగానీ, ఈ విషయం వారికి తెలియలేదు. దీంతో కంగారుగా రైతులంతా అప్పారావుపేటకు పరుగులు పెట్టారు. ఒక్కో ట్రాక్టర్ కి అదనంగా రూ.1000 నుంచి రూ.2000 దాకా కిరాయి పెరిగిపోయింది. ఈ పర్యవసానంతో అప్పారావుపేట ఫ్యాక్టరీలో మంగళవారం రాత్రి 9 గంటల సమయానికి ఒక్కరోజులోనే 1000 టన్నుల ఎఫ్ఎఫ్‌బి వచ్చి పడింది. అయినా ఇక్కడి నిర్వాహకులు సమర్ధవంతంగా క్రషింగ్ పూర్తిచేసి రైతులకు ఏ ఇబ్బందీ లేకుండా చూసుకున్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం తగదు

### గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఐటిడిఏ పిఓ ఆకస్మిక తనిఖీ

### హెచ్ఎంకు షోకాజ్ నోటీస్ జారీ



పాల్వంచ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



వర్షకాలం నడుస్తున్నందున వాతావరణం సరిగ్గా లేని కారణంగా గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల పట్ల సంబంధిత హెచ్ఎంలు, వార్డెన్లు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఎ పిఓ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం పాల్వంచలోని గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. భోజనాల సమయంలో ఆయన వెళ్లే సరికి బాలురు ఆరుబయట కూర్చుని తింటున్నారు. దీంతో సంబంధిత హెచ్ఎం, వార్డెన్లపై మండిపడ్డారు. పాఠశాలలో తరగతి గదులు, డార్మెటరీలు, డైనింగ్ హాల్స్ ఉండగా విద్యార్థులు బయటు కూర్చుని భోజనం చేయడం ఏంటని ఆయన వారిని అడిగి తెలసుకున్నారు. పాఠశాల పరిసరాలను, తరగతి గదులను, డైనింగ్ హాల్, డార్మెటరీని పరిశీలించారు. గిరిజన విద్యార్థుల సౌకర్యార్థం అనేక సౌకర్యాలు కల్పించిందని, సిబ్బంది అశ్రదనద వల్ల పిల్లలకు సరైన వసతి కల్పించలేక పోతున్నారని అన్నారు. వారి చదువు కోసం అనేక రకాల పుస్తకాలు, అభ్యాసికాలు, నోటు బుక్స్ సాధన బుక్స్ పంపిణీ చేయడం జరిగిదని, అయినా వాటిని స్టోరూంలో పడేయడం చూసి సంబంధిత హెచ్ఎంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెల్ఫేర్ డిడి మణెమ్మకు ఫోను ద్వారా తెలియజేస్తూ హెచ్‌డిఓ పని తీరు సరిగ్గా లేదని ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేస్తూ పర్యవేక్షణ సరిగ్గా ఉండాలని, ఇక్కడ పని చేస్తున్న డిప్యూటీ వార్డెన్ ప్రమోద్‌ను షిఫ్ట్ చేయాలని డిడిని ఆదేశించారు. మళ్లీ ఇలాంటి సమస్యలు తలెత్తితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం పిల్లలతో కలిసి భోజనం చేశారు. ప్రతిరోజు మోనూ ప్రకారం భోజనాలు అందిస్తున్నారా లేదా అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకు రావలన్నారు. వారం రోజుల్లో తరగతి గదులు, బాత్రూములు, డైనింగ్ హాల్, డార్మెటరీ, పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయించి విద్యార్థులకు బయట కాకుండా లోపల భోజనం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే దోమల ప్రబలకుండా కిటికీలకు మెస్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతిరోజు ఫాగింగ్ చేయించాలన్నారు. పిల్లల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలతో పాటు శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బుచ్చిరాములు, డిప్యూటీ వార్డెన్ ప్రమోద్, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

## రూ.2.66 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పువ్వాడ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



అత్యంత దుర్భరమైన పరిస్థి తుల నుండి నేడు ఖమ్మం నగరం అభివృద్ధిలో ఇతర మున్సిపా లిటీలకు ఆదర్శంగా నిలిచిందని, ఇంతటి అభివృద్ధి సాధించిన బీఆ ర్ఎస్ ప్రభుత్వాన్ని, నన్ను సాదు కుంటారో, సంపుకుంటారో మీ చేతుల్లోనే ఉందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. మంగళవారం ఖమ్మం నగరంలోని పలు డివిజన్‌లో రూ.2.66 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఖమ్మం నగరం 6వ డివిజన్ నందు ఎల్ఆర్ఎస్ నిధులు రూ. 76 కోట్లతో నిర్మించనున్న సిసి రోడ్ నిర్మాణ పనులకు మంత్రి పువ్వాడ శంకుస్థాపన చేశారు. 56వ డివిజన్ నందు ఎల్ఆర్ఎస్, మున్సిపల్ సాధారణ నిధులు రూ. 90లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్స్, కాలువల నిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు.

## వ్యవసాయ కూలీలపై పిడుగు

### (మొదటి పేజీ తరువాయి..)

రైతులు వారిని గుర్తించి వెంటనే ఖమ్మం ప్రభుత్వం ఆస్పత్రికి తరలించారు. వీరిలో మద్ది వరమ్మ, గోకినపల్లి సావిత్రి పరిస్థితి విషమంగా ఉన్నట్లు స్థానికులు తెలిపారు. దమ్మాయిగూడెం సర్పంచ్ ఆలస్యం నాగేశ్వరరావు పిడుగుపాటుకు గురైన కూలీలను పరామర్శించి మెరుగైన వైద్య అందించాలని వైద్యులతో మాట్లాడారు. మిగతా వారికి స్వల్ప గాయాలైనట్లు సమాచారం. పిడుగుపాటుకు గురైన కూలీలకు ప్రకృతి విపత్తు కింద ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని రైతు సంఘం నాయకులు, రైతు కూలీల నాయకులు కోరుతున్నారు.

## కేటీఆర్ ప్రతి సంవత్సరం ఏదో ఒక నెలలో వస్తారు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం పట్టణంలో మంగళవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం కేటీఆర్ ఏదో ఒక నెలలో వస్తారని, కచ్చితంగా వచ్చిన ప్రతిసారి కనీసం రూ.1000 కోట్ల అభివృద్ధికి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారని అన్నారు. ఈనెల 30న కేటీఆర్ ఖమ్మం పర్యటన ఉందని, మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వంమే వస్తుందని, మళ్ళీ కేటీఆర్ ఖమ్మం వస్తూనే ఉంటాడని అన్నారు. కేటీఆర్ వచ్చేటప్పుడు కూడా దాదాపు రూ.1300 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు ఖమ్మం నగరంలో చేయడానికి కేటీ రామారావు వస్తున్నారని తెలిపారు. కవిరాజు నగర్ ఎదురుగా ఐటీ హాబ్ వచ్చిందని, కొందరూ ఆ రోజు ఈ ఐటీ హాబ్ ఇక్కడ రాకూడదని, ఎట్లనైనా సరే బయటికి తీసుకుపోవాలని లేకపోతే ఆపాలని చెప్పి, విశ్వప్రయత్నం చేశారని అన్నారు. ఖమ్మంని ఒక మిలియన్ సిటీగా తయారు చేయాలని, మిలియం సిటీ అంటే మిలియన్ పాపులేషన్ 10 లక్షలు పాపులేషన్ అయతదని, ఇప్పటికే నాలుగు లక్షలు దాటిపోయిందని, రాబోయే రోజుల్లో నేను దాన్ని దృష్టిలో పెట్టుకొన్ని దీన్ని ఒక కాంప్రహెన్సీగా అన్ని వైపులా డెవలప్మెంట్ చేస్తున్నామని అన్నారు. ఖమ్మంలో ఒక ప్రణాళిక బద్ధంగా తెచ్చిన నిధులు ఖర్చు పెడుతున్నామని, మీరు ఊహించిన విధంగా రాబోయే ఐదు సంవతసఃఆలు కూడా ఇంతకన్నా డబుల్ అభివృద్ధిని చేస్తాను అని అన్నారు.

## గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి

### (మొదటి పేజీ తరువాయి..)

నేపథ్యంలో బుధవారం ప్రజలు గణేష్ శోభాయాత్ర జరిగే రూట్లు కాకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని సూచించారు. వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా జిల్లా పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, ఆర్ అండ్ బీ, వైద్య, విద్యుత్ శాఖల సమన్వయంతో ఎలంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. విగ్రహాల నిమజ్జన ప్రాంతాలలో సీసీ కెమెరాలు, బారీ కేడ్లను ఏర్పాటు చేసి నిరంతరం పోలీస్ నిఘాలో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఖమ్మం డివిజన్‌లోని సుమారు వెయ్యి గణేష్ విగ్రహాలను రెండు ప్రాంతాలలో నిమజ్జనం చేస్తారనే అంచనా ఉందన్నారు. సకాలంలో నిమజ్జనం ముగిసే విధంగా ఉత్సవ కమిటీలు చొరవ తీసుకోవాలని తెలిపారు. నిమజ్జన సమయంలో ఒక్కొక్క వామనం వెంట ఇద్దరిని మాత్రమే లోనికి అనుమతిస్తారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు సమన్వయంతో వ్యవహరిస్తూ గణేష్ నిమజ్జనం శాంతియుత వాతావరణంలో జరిగేలా తమ వంతు సహకారం అందించాలని కోరారు. శోభాయాత్రలో సౌండ్ సిస్టమ్, డీజేల వినియోగం నిషిద్ధమని , వాహనాల డ్రైవర్లు మద్యం, మత్తు పానియాలు సేవంచవద్దని నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గతంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రజలు, నిర్వాహకులు పూర్తి సహకారం అందించారని అదే స్ఫూర్తితో పోలీసులకు సహకరించి నిమజ్జన కర్యాక్రమం విజయవంతం చేయాలని కోరారు. జిల్లాలో నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా 600 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా 27వ తేదీన మధ్యాహ్నం రెండు గంటల నుండి నాయుడుపేట నుండి వచ్చే అన్ని వాహనాలను మళ్లించి ములకలపల్లి క్రాస్ రోడ్డు బైపాస్ రోడ్డు మీదుగా ఖమ్మం టౌనలోనికి అనుమతించబడుతుందన్నారు.

# ఆగని గోవుల అక్రమ రవాణా

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:**
ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు గ్రామాల నుంచి గోవులను కొని హైదరాబాదులోని గోవధశాలలకు భద్రాచలం మీదుగా గోవులను తరలిస్తున్న క్రమంలో పోలీసులను పట్టుకుంటున్నప్పటికీ, గోవులను అక్రమంగా తరలించే వారు మధ్యవర్తులు ఏదో ఒక విధంగా పోలీసులు కళ్ళు





కప్పి గోవులను తరలిస్తూనే ఉన్నారు. మంగళవారం ఉదయం ఛత్తీస్‌ఘఢ్ సరిహద్దు ప్రాంతం నుంచి భద్రాచలం మీదుగా ఒక వాహనంలో గోవులను దీనస్థితిలో కట్టేసి ఒక దానికి ఒకటి తొక్కుకుంటూ చనిపోయే పరిస్థితుల్లో ఉన్న వాహనాన్ని స్థానికుల సహకారంతో పోలీసులు పట్టుకున్నారు. ఆ వాహనంలో సుమారు 15 గోవులు ధీనస్థితిలో కట్టేయబడి ఉన్నాయి. వాహనంలో నిలబడటానికి కూడా చోటు లేక ఒక గోవును ఇంకొక గోవు తొక్కుకుంటూ నిలబడే పరిస్థితి ఉంది. ఇలాంటి నోరులేని మూగ జీవులను హింసిస్తూ గోమాంసాన్ని అమ్మడానికి గోవులను హైదరాబాద్ తరలిస్తున్న మధ్యవర్తులను పట్టుకొని కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని స్థానికులు కోరుతున్నారు. ఎస్ఐ మధుప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం



పట్టుకున్న సుమారు 15 గోవులను దగ్గరుండి పాల్వంచలోని గో సంరక్షణ శాలకు తరలించారు.

## నూతనకల్లులో అన్నదానం ప్రారంభం



**తల్లాడ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**
గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని నూతనకల్లు గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణస్వామి దేవాయలం వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సర్పంచ్ తూము శ్రీనివాసరావు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శెట్టిపల్లి లక్ష్మణరావు, సొసైటీ ఉపాధ్యక్షులు తూము వీరభద్రరావు, కళ్యాణపు పెద్ద సత్యం, చెరుకూరి వెంకటేశ్వరరావు, కళ్యాణపు శ్రీనివాసరావు, చెరుకూరి గోపాలరావు, తమ్మినేని పాపారావు, అత్తులూరి శ్రీనివాసరావు, కళ్యాణపు వెంకటయ్య, బలవంతం రవీంద్ర, వరికొల్లి నాగయ్య, మహిళా భక్తులు పాల్గొన్నారు.

రామానుజవరంలో....



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని రామానుజవరంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సర్పంచ్ శీలం కోటారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శీలం శివపార్వతి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశాల సమ్మెకు రైతు సంఘం మద్దతు

**తల్లాడ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన తల్లాడలో ఆశా వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న సమ్మె శిబిరాన్ని మంగళవారం తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటి సందర్శించి తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో 13 నెలల పాటు రైతులు ధర్నా చేసిన ఫలితంగా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి క్షమాపణ చెప్పి రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేసిందని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తమ వేతనాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు అయినాల రామలింగేశ్వరరావు, సిఐటియు మండల కార్యదర్శి షేక్ మస్తాన్, చల్లా నాగేశ్వరరావు, మేడి భిక్షం తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో ఉప సర్పంచ్ మృతి

**చర్ల ప్రభాతవార్త:**



చర్ల మండలంలోని మొగళ్లపల్లి పంచాయతీ ఉప సర్పంచ్ పొలిన అంజనేయులు(సంజీవ) మృతి చెందాడు. రోజు వారి కార్యక్రమాలలో భాగంగా మంగళవారం తన పొలానికి వెళ్లిన క్రమంలో అక్కడే మృతి చెందాడు. గత మూడు రోజులుగా జ్వరం కారణంగా బాధపడుతున్న ఆయనను కుటుంబ సభ్యులు చికిత్సలు చేయించారు. కొద్దిగా ఆరోగ్యం కుదుటపడిందని, పొలానికి వెళ్లొస్తానని చెప్పి పొలంలోనే మృతి చెందాడు. దీంతో కుటుంబ సభ్యులు ఆయన మృతదేహాన్ని ఇంటికి తీసుకొని వచ్చారు. లోబిపి ఉందని ఈ క్రమంలో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తలెత్తి మృతి చెంది ఉంటాడని కుటుంబ సభ్యులు అంటున్నారు. సంజీవి మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆయన పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. జడ్పీటీసీ ఇర్ప శాంత, కాంగ్రెస్ నాయకులు నల్లపు దుర్గాప్రసాద్, చీమలమర్రి మురళీ, దేవభక్తుని రామకృష్ణ, కొత్తపల్లి ఆంజనేయులు, పందు, మాతా భద్రం, చర్ల సర్పంచ్ కాపుల కృష్ణ, కోటేరు శ్రీనివాసరెడ్డి, కోసరాజు, రాజా, పోలిన లంకరాజు, పలువురు ప్రముఖులు నివాళ్లు అర్పించారు.

## అవయవ దానంపై అవగాహన కలిగి ఉండాలి



**తల్లాడ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**
ప్రతి ఒక్కరూ అవయవ దానంపై అవగాహన కలిగి ఉండాలని ఎంఎల్‌హెచ్‌పి త్రివేణి అన్నారు. మంగళవారం రామానుజవరం గ్రామంలో అవయద దానం వలన జరిగే ఉపయోగాలు, కణజాల కొరతతో అనేక మంది రోగులు బాధపడుతున్నారని, అవయవదాన చేయటం వలన కొంత మంది ప్రాణాలైన కాపాడిన వారమవుతామని, మరణానంతరం ప్రతి ఒక్కరూ మూఢనమ్మకాలను వీడి అవయవ దానం చేయటానికి ముందుకు రావాలని కోరారు. గ్రామస్థులకు జనరేట్ చేయటం జరుగుతుందని, ఇలా జనరేట్ చేయించుకోవటం వలన హాస్పటల్‌కి అయ్యే ఖర్చులో ప్రతి ఒక్కరికి రూ. 5 లక్షలు వరకు ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కటికి శ్రీనివాస్‌రావు, వ పిల్లి కృష్ణయ్య, వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### ఉపాధ్యాయుడిని బెదిరించిన వ్యక్తులు అరెస్ట్

**బోనకల్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**
మండలంలోని రావినూతల పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న వ్యక్తిని భయభ్రాంతులకు గురి చేస్తూ పదే డబ్బులు డిమాండ్ చేస్తూ డబ్బులు ఇవ్వకపోతే సోషల్ మీడియాలో పెడతామంటూ బెదిరిస్తూ పాఠశాల వద్దకు వచ్చి కత్తి చూపించి 9వేలు లాక్కుని వెళ్లారు. మంగళవారం ఉదయం బెదిరించిన రావినూతల గ్రామానికి చెందిన షేక్‌జానీ పాషా, ఎర్రగాని నాగరాజులను అదుపులోకి తీసుకుని మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. వీరికి 15 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్ సాయికుమార్ తెలిపారు.

### అంగన్వాడీల సమ్మె శిబిరాన్ని సందర్శించిన గుమ్మడి అనురాధ



**కామేపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:**
కామేపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్వాడీ టీచర్లు, ఆయాలు గత 16రోజులుగా నిర్వహిస్తున్న నిరవధిక దీక్ష శిబిరాన్ని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య కుమార్తె గుమ్మడి అనురాధ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడీల దీక్షలకు సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే అంగన్వాడీలను రెగ్యులర్ చేయాలని, ప్రతి నెల రూ. 26వేల జీతాన్ని చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్ సదుపాయం కూడా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు డి. పాపారాణి, ఏ. నాగమణి, పద్మ, ఆదిలక్ష్మి, మరియమ్మ, శ్రీలక్ష్మి, మెహిబూబీ, విజయకుమారి, బేబీ, గిరిజన సంఘం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ, బాదావత్ శ్రీనివాస్, ఏర్పుల శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ నిషేధిత గంజాయి పట్టివేత



**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:**
భద్రాచలం పట్టణంలో మంగళవారం ఖమ్మం ఎక్సైజ్ డిప్యూటీ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమీషనర్ గణేష్ ఆదేశాలతో ఏఈఎస్ తిరుపతి సూచనలతో సీఐ సర్వేశ్వర్ ఆధ్వర్యంలో ఎన్ఫోర్స్మెంట్ టీం భద్రాచలం పట్టణంలోని గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ, అంబేద్కర్ సెంటర్, బస్ స్టాండ్ ఏరియా, ఎక్సైజ్ చెక్‌పోస్ట్ ఏరియాలో వాహన తనిఖీలు నిర్వహించగా, తెలంగాణ రాష్ట్రం భూపాలపల్లి జిల్లాకు చెందిన ఇద్దరు వ్యక్తులు ఎక్కాల యశ్వంత్, మొఖడిఅజయ్‌సంజయ్‌లు వద్ద నుండి 16.8 కేజీల ఎండు గంజాయిని, ఒక హోండా డియో బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. వారిని విచారించగా ఒడిశా రాష్ట్రంలోని మల్కానగిరి వద్ద గంజాయిని కొనుగోలు చేసి దానిని భూపాలపల్లికి తీసుకువెళ్లి అక్కడ చిన్న చిన్న ప్యాకెట్స్ చేసి ఒక్కో ప్యాకేట్ రూ.500కి విక్రయిస్తామని, ఈ విధమైన వ్యాపారంను గత కొంతకాలంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. తదుపరి చర్యేలు నిమిత్తం వారిని స్థానిక ఎక్సైజ్ స్టేషన్ భద్రాచలంలో అప్పగిస్తామని సీఐ సర్వేశ్వర్ తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐలు ముభాషీర్ అహ్మద్, అనిల్, హెడ్ కానిస్టేబుల్స్ కరీం, బాలు, సిబ్బంది పాల్గొన్నారు.




# 30న కేటీఆర్ భద్రాద్రి పర్యటన

**-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**
**-భద్రాద్రి చిరకాల ఆకాంక్షను నెరవేర్చిన కేసిఆర్‌కు ధన్యవాదాలు**
**-మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ**

*భద్రాచలం, (ప్రభాతవార్త) :*

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ మంగళవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ నెల 30న కేటీఆర్ ఖమ్మం, భద్రాచలం, సత్తుపల్లి పట్టణాల పర్యటనలో భాగంగా భద్రాచలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నట్లు బాలసాని తెలియజేశారు. ముఖ్యంగా భద్రాచలానికి అత్యంత ముఖ్యమైన, భద్రతకు సంబంధించిన కరకట్ట చివరి భాగమైన శాంతినగర్ సమీపంలో అసంపూర్తిగా మిగిలి ఉన్న భాగాన్ని నిర్మించడానికి రూ.39.5 కోట్ల నిధులను కేటాయిస్తూ తక్షణమే పనులు చేపట్టే విధంగా ప్రణాళిక సిద్ధమైంది అట్టి పనులను సంబంధించి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కే.తారకరామారావు శంకుస్థాపన చేయనున్నట్లు, అదేవిధంగా భద్రాచల డివిజన్‌లోని చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులను కేటాయిస్తూ వర్చువల్ పద్ధతిలో స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు శిలాఫలకం ఆవిష్కరించనున్నట్లు బాలసాని తెలియజేశారు. భద్రాద్రి వాసుల చిరకాలవాంఛ అయిన కరకట్ట పూర్తి స్థాయిలో నిర్మాణం చేపట్టడానికి అవసరమైన నిధులను కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికలలో బీఆర్ఎస్ ప్రతి కార్యకర్త బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపుకోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అరికెల్ల తిరుపతిరావు, కార్యదర్శి కొండిశెట్టి కృష్ణమూర్తి, వాజేడు మండల పార్టీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అయితే ఎన్నికల వాతావరణంలో ఇప్పటికే భద్రాచలం నియోజకవర్గ అభ్యర్థిగా అధిష్ఠానం నుండి నియమింపబడిన డా.తెల్లం వెంకట్రావు లేకుండా పాత్రికేయుల సమావేశం నిర్వహించడంపై తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నియోజకవర్గ అభ్యర్థి లేకుండా పాత్రికేయుల సమావేశం నిర్వహించడంపై పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు బాలసాని స్పందిస్తూ మా మధ్య ఎటువంటి అభిప్రాయ భేదాలు లేవని కార్యకర్తలను కలవడానికి ప్రచారంలో భాగంగా వెంకట్రావు వెంకటాపురం వెళ్ళడం చేత అందుబాటులో లేరని తెలియజేశారు.

## వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## ఎల్ఎస్ఎం స్వచ్ఛంద సంస్థ ద్వారా చేతి పంపులు, వాటర్‌ట్యాంకులు ప్రారంభం


*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



లివింగ్ సాక్రిఫైజ్ మినిస్ట్రీజ్ (ఎల్ఎస్ఎం) స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా దుమ్ముగూడెం మండల ంలోని నారాయణ రావుపేట, పంచాయతీ గుర్రాల బయలు, మారాయిగూడెం గ్రామంలో త్రాగునీటి వాటర్ ట్యాంకులను ఆ సంస్థ డైరెక్టర్ ఎంతే దేవసహాయం చేతులమీదుగా మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గడిచిన ఆరు నెలల కాలంలో సుమారు రూ.15లక్షలు సంస్థ ద్వారా వెచ్చించి 5 వాటర్ ట్యాంకులు, 5 చేతి పంపులను నిర్మించి ప్రారంభించామని ఆయన తెలిపారు. ఏజెన్సీలో ఉన్న ప్రజల త్రాగునీటి సమస్యను తీర్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దుమ్ముగూడెం మండలంలోని చిన్ననల్లబెల్లి, లచ్చిగూడెం, బట్టిగూడెం, మహాదేవపురం, మారాయిగూడెం, సిరిగుండం తదితర గ్రామాలలో వాటర్ ట్యాంకులు నిర్మించామని, మరికొన్ని గ్రామాల్లో సర్వేచేసి ఏజెన్సీ ప్రజలకు త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు దేవసహాయం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ఏరియా సూపర్‌వైజర్ ఉబ్బా యోహాన్, సర్పంచ్ సరియం సీతారామయ్య, కల్లూరి ఆదినారాయణ, కామరాజు, సురేష్, కొండబాబు, సంస్థ సిబ్బంది కోడి సామ్యూల్, సువార్త రాజు, శ్యాంసన్, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలను సందర్శన

*చర్ల ప్రభాతవార్త:*



భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు, చర్ల పర్యటనలో భాగంగా చర్ల గ్రామంలోని పలు వరసిద్ధి వినాయక మండపాలను సందర్శించి అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సోయం రాజారావు, రైతు బంధు సమితి మండల కన్వీనర్ కొసరాజు కుమార్ రాజా, చర్ల సర్పంచ్ కాపుల కృష్ణార్జున రావు, ప్రచార కార్యదర్శి కోటేరు శ్రీనివాస్‌రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు దొడ్డి సూరిబాబు, యూత్ అధ్యక్షుడు కాకి అనిల్, సీనియర్ నాయకులు వాసురాజు పాల్గొన్నారు.

## అలుపెరగని సేవానిరతి చాటుకుంటున్న ఐఆర్‌సీఎస్

**-మారుమూల గిరిజన గ్రామాలలో 50 వైద్య శిబిరాలు ఏర్పాటు**

*భద్రాచలం ప్రభాతవార్త:*



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐఆర్‌సీఎస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శాఖ మారుమూల గిరిజన గ్రామా లు దుమ్ముగూడెం, చర్ల, బూర్గంపహాడ్, అశ్వాపురంలో ఇంటి వద్దనే 50 వైద్య శిబిరాలు నిర్వహించాలని కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా నేటివరకు 12 వైద్య శిబిరాలను దుమ్ముగూడెం మండలంలో నిర్వహించగా, 2 వైద్య శిబిరాలను చర్ల మండలంలోని ఉయ్యాలమడుగు గ్రామంలో, చలామల మారుమూల గిరిజన గ్రామంలో వైద్య శిబిరాలు నిర్వహించామని, ఈ వైద్య శిబిరాలు వలన ఇంటివద్దనే వైద్య సేవలు అందించే ఉద్దేశ్యంతో ప్రధానంగా వయో వృద్ధులకు, దివ్యాంగుల సహాయం కొరకు జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, జిల్లా వైద్య శాఖ అధికారి జెవిఎల్ శిరీష, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి కే.మదన్ మోహన్, రాష్ట్ర ప్రోగ్రాం ఇంచార్జి స్వర్ణలతల నిర్దేశంతో మొబైల్ మెడికల్ కేర్ యూనిట్ ద్వారా ఈ వైద్య శిబిరాల రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ఎల్ కాంతారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ఎల్ కాంతారావు, ఎల్ఎన్.వై.సూర్యనారాయణ, జి.రాజారెడ్డి, డాక్టర్ ఏఎస్ఆర్ చంద్రప్రసాద్, డాక్టర్ భానుప్రసాద్, వి.కామేశ్వరరావు, డాక్టర్ సందీప్, డాక్టర్ శ్రీధర్, మెడికల్ ఆఫీసర్ పీహెచ్‌సీ చర్ల, డాక్టర్ జి.పుల్లారెడ్డి, మెడికల్ ఆఫీసర్ పీహెచ్‌సీ, దుమ్ముగూడెం ముత్యాలరావు, ఎంపీడీఓ దుమ్ముగూడెం, గ్రామ సర్పంచ్‌లు, ఆశ వర్కర్స్, స్థానిక ప్రజలు, మారుతీ నర్సింగ్ కాలేజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం గౌడ్‌ను కలిసిన బీజేపీ నాయకులు

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



మణుగూరులో బూత్ సమ్మేళనం సమావేశానికి విచ్చేసిన కూన శ్రీశైలం గౌడ్‌ను బీజేపీ నాయకులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనను కలిసిన వారిలో బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు బిజ్జం శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ ఓబీసీ జిలాన ప్రధాన కార్యదర్శి కేశగాని శ్రీనివాస్ గౌడ్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కారం సాయికిరణ్, ఓబీసీ మండల అధ్యక్షులు వెలిశెట్టి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్ వెంటనే ఇవ్వాలి

**-సిపిఎం నియోజకవర్గ కో కన్వీనర్ కారం పుల్లయ్య డిమాండ్**

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:*



పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్ వెంటనే ఇవ్వాలని సిపిఎం నియోజకవర్గ కో కన్వీనర్ కారం పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం భద్రాచలం ఎఫ్‌డీఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి, సంబంధిత ఫారెస్ట్ అధికారికి మెమొరాండ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2016 నుండి 2021 వరకు తునికాకు సేకరించిన కార్మికులకు బోనస్ డబ్బులు తమ అకౌంట్‌లో జమ కాలేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. అధికారుల తప్పిదం వల్ల అకౌంట్‌లో ఐఎఫ్ఎస్‌సి కోడ్ మార్పు చేయడం వల్ల తునికాకు సేకరించిన కార్మికులు నష్టపోతున్నారని, కార్మికుల ఎకౌంట్‌లో తునికాకు బోనస్ వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్ పోరాటాలకు కార్యాచరణ సిద్ధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నిమ్మల మధు, కొమరం చంటి, సరియం ప్రసాద్, కల్లేదారులు మడకం జోగయ్య, సోంది రాజు, జోగారావు, పెనుబల్లి హరీష్, సున్నం కాంతారావు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో వైద్యులను, సిబ్బందిని నియమించాలి

**-సీపీఎం ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు**

*చర్ల ప్రభాతవార్త:*

చర్ల మండల కేంద్రంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంట ర్‌లో వైద్యులను, ఇతర సిబ్బందిని నియమించి ప్రజలకు వైద్య సేవలు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలగాని బ్రహ్మాచారి, జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం బస్టాండ్ సెంటర్‌లో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో సిరంజిలు కూడా లేకపోవడం సిగ్గుచేటన్నారు. ఏజెన్సీలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం మాత్రం ప్రజలకు వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. నిరాహారదీక్షల్లో సిపిఎం మండల కమిటీ సభ్యులు మచ్చ రామారావు, పొడుపుగంటి సమ్మక్క, బందెల చంటి, పామర్ బాలాజీ సింగ్, వరలక్ష్మి, శ్రీనులు కూర్చున్నారు. సిపిఎం జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు, తాళ్లూరి కృష్ణ, మండల కమిటీ సభ్యులు దొడ్డి హరినాగవర్మ, శ్యామల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హెల్త్ క్యాంపు ప్రారంభం



వైరా, సెప్టెంబర్26,(ప్రభాతవార్త):
వైరా మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు మున్సిపాల్ కార్యాలయంలో మంగళవారం మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు. స్వచ్ఛత హిసేవ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మున్సిపాల్ కమీషనర్ పితాని వెంకటేశ్వర్లుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం పట్ల వారి పరిస్థితిని తెలుసుకొని వైద్యపరంగా వారికి మందులు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటైజర్ అధికారి సైదులు, పలువురు వార్డు అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## గణపతి విగ్రహం వద్ద అన్నదానం



వైరా, సెప్టెంబర్26,(ప్రభాతవార్త):
వైరా మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు నందు గజానన ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన వినాయకుడిని దర్శించుకున్న అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని పలువురు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు ధారావత్ రామ్మూర్తినాయక్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మున్సిపాల్ చైర్మన్ జైపాల్, వైస్ చైర్మన్ సీతారాములు, దిశా కమిటీ చైర్మన్ కట్టా కృష్ణార్జున్‌రావు, గజానన ఉత్సవ కమిటీ సభ్యులు రేచర్ల నాగేశ్వరరావు, కంభంపాటి సత్యనారాయణ, రేచర్ల రామారావు, బండి సత్యనారాయణ, రేచర్ల విశ్వనాథం, రేచర్ల సత్యం, రేచర్ల పుల్లయ్య, రేచర్ల నర్సింహారావు, రేచర్ల సైదులు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలన



వైరా, సెప్టెంబర్26,(ప్రభాతవార్త):
వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవరం నల్లచెరువు వద్ద బుధవారం జరగనున్న వినాయక నిమజ్జనం కార్యక్రమంలో భాగంగా అక్కడ ఏర్పాట్లను మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, కమీషనర్ పితాని వెంకటేశ్వర్లుతో కలిసి పరిశీలించారు. వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు నిమజ్జనానికి కావాల్సిన ఏర్పాట్లపై ముళ్ళపాటి సీతారాములు, మున్సిపాల్ సిబ్బందితో చర్చించి పలు సూచనలు చేశారు. అనంతరం ముళ్ళపాటి సీతారాములు మాట్లాడుతూ వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని, అదేవిధంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతులను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వీరవనిత చాకలి ఐలమ్మ

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 26 - (ప్రభాతవార్త):
నిరంకుశత్వాన్ని పెత్తందారీ తనాన్ని తనదైన రీతిలో ఎదిరించిన వీరవనిత స్త్రీ ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ అన్నారు. చాకలి ఐలమ్మ 128వ జయంతిని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మంగళవారం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు



వైరా, సెప్టెంబర్26,(ప్రభాతవార్త):
వైరాలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల పరిశీలకురాలు బాల మాయాదేవి, అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల గదుల పోలింగ్ కేంద్రాలకు అనుకూలంగా ఉంటాయని, వసతులు ఎలా ఉన్నాయని తహశీల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ తెగువ నేటి ఉద్యమాలకు స్ఫూర్తి: ఎంపిపి గోసు



కొణిజర్ల, సెప్టెంబర్26,(ప్రభాతవార్త):
రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న చాకలి ఐలమనమ 128వ జయంతిని పురస్కరించుకొని కొణిజర్ల మండల కేంద్ర ఎంపిడివో కార్యాలయం నందు స్థానిక కొణిజర్ల ఎంపిపి గోసు మధు అధికారికంగా చాకలి ఐలమనమ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో ఎనోనన దాడులు నిర్బంధాలు, బెదిరింపులు, తుపాకీలను కూడా లెక్కచేయకుండా తన ధైర్య సాహసాలతో భూస్వామ్య దోపిడీదారులతో పోరాడి గడగడలాడించిన మహా యోధురాలు యొక్క తెగువ ఎనోనన ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలవడం మాత్రమే కాకుండా నేటి ఉద్యమాలకు స్ఫూర్తిదాయకంగా కొనసాగుతుందని ఆమె సేవలను కొనియాడి చాకలి ఐలమ్మ జయంతి వర్ధంతిలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గోసు మధు, ఎంపిడివో కార్యాలయ అధికారులు సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు రాయల పుల్లయ్య, తనికెళ్ల ఎంపిటిసి గుండ్ల కోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానంలో పాల్గొన్న జెడ్పిటిసి పోట్ల కవిత

కొణిజర్ల, సెప్టెంబర్26,(ప్రభాతవార్త):



కొణిజర్ల మండలం లక్ష్మీపురం గ్రామంలో గణేష్ నవరాత్రుల్లో భాగంగా ముత్యాలమ్మ గుడి దగ్గర ఏర్పాటు చేసిన గణేష్ మండపం నందు అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక కొణిజర్ల జెడ్పిటిసి పోట్ల కవిత, బిఆర్ఎస్ నాయకులు పోట్ల శ్రీనివాసరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ భక్తిశ్రద్ధలతో గణేశుని పూజించుకొని ఆశీర్వాదాలు పొందుకొని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని కోరానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సోందు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి



కల్లూరు, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త)
అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వం తక్షణమే పర్మినెంట్ చేయాలని రాష్ట్ర ఏఐటియూసి అంగన్‌వాడీ డిప్యూటి జనరల్ సెక్రటరి సిహెచ్. సీతామహాలక్ష్మి కల్లూరులోని అంగన్‌వాడీ సమ్మె శిబిరాన్ని సందర్శించి ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం పట్ల అన్యాయమని వారికి కనీస వేతనం అమలుచేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పని భారం తగ్గించాలని, రాజకీయ ఒత్తిడిని నివారించాలని, పెన్షన్, భీమా సౌకర్యాలు కల్పించాలని, లేనిచో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, అంగన్‌వాడీ ఏఐటియూసి యూనియన్ నాయకులు ప్రేమభాయ్, కరుణ్‌కుమారి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ మట్టా రాగమయి



కల్లూరు, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త)
కల్లూరు పంచాయితీ పరిధిలోని ఎల్లంకి ఎస్టేట్ కాలనీ సమీపాన హనుమాన్ యూత్, గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో శ్రీలక్ష్మి గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తుల ఆదరాభిమానాలతో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. 9వ రోజు మంగళవారం పూజా కార్యక్రమాల్లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురా లు డాక్టర్ మట్టా రాగమయి, భాగం ప్రభాకర్ చౌదరి, పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి గణేష్ మండపాన్ని సందర్శించి, విఘ్నేశ్వరుని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్ర మాన్ని డాక్టర్ మట్టా రాగమయి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బొల్లం రామారావు, బజ్జూరి కుమారి, మిద్దే నాగరాజు, లక్ష్మి, బొల్లం శంకర్, రాధా దంపతులు, బొల్లం నాగేంద్ర కుమార్ గౌడ్, బొల్లం మల్లికార్జున్, పూజ గౌడ్, బెల్లంకొండ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

కొత్తగూడెం, సెప్టెంబర్ 26 - (ప్రభాతవార్త):
సింగరేణి కార్మికులకు 32 శాతం లాభాల వాటా ప్రకటించిన సందర్భంగా సీఎం కేసీఆర్ చిత్రపటానికి టీబీజీకేఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. మంగళవారం సాయంత్రం రామవరంలోని టీబీజీకేఎస్ ఏరియా కార్యాలయంలో రజాక్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు అత్యవసర సమావేశమై తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను సంస్థ ఆర్జించిన రూ. 2222 కోట్ల నికర లాభాల్లో సింగరేణి కార్మికులకు 32 శాతం అనగా రూ. 711.4 కోట్లు లాభాల వాటా అక్టోబర్ రెండవ వారంలో ఇవ్వమని సీఎండీకి సీఎం కేసీఆర్ ఆదేశించారన్నారు. ఈ కార్యక్రమంలో కూసన వీరభద్రం, గోపు కుమారస్వామి, మోహన్‌రెడ్డి, రాజేశ్వరరావు, చెరిపల్లి నాగరాజు, ఎండీ సత్తార్‌పాషా, నటరాజ్, శనిగరపు కుమార్, సంజయ్, హనోక్ రాజ్, నాయకులు రవీందర్, వెజ్జాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 26 - (ప్రభాతవార్త):
వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలని, ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారిణి ఇందిర అన్నారు. మంగళవారం బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 128వ జయంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మునలయ్య, పోగుల లక్ష్మీనారాయణ, కొదుమూరి సత్యనారాయణ, ముదురుకోళ్ల కిషోర్, బండి రాజుగౌడ్, సరోజ, రాచర్ల వెంకటయ్య, అంజయ్య, బీరెల్లి వీరభద్రం, ఆర్. సర్వేశ్వరరావు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.




## ఒడ్డుగూడెం పంచాయతీలో ఎంపిఓ తనిఖీ

ఇల్లందు రూరల్, సెప్టెంబర్ 26, ప్రభాత వార్త



మండలంలోని ఒడ్డుగూడెం గ్రామ పంచాయతీలో మండల ఎంపిఓ చిరంజీవి యాజ్ ఇన్స్పెక్షన్‌లో భాగంగా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న స్వచ్ఛతా హి సేవ కార్యాక్రమాలు ముమ్మరంగా నిర్వహిస్తూ ప్రజలలో స్వచ్ఛతపై అవగాహన కల్పించాలని చెప్పారు. అదే విధంగా పల్లె ప్రగతిలో చేపట్టిన పనుల స్థితిగతులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వాటిని పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు వర్తించాలంటే చేతులు తడపాల్సిందే : దేవి ప్రసన్న తోట

పాల్వంచ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



గడప గడపకు మహిళా కాంగ్రెస్‌లో భాగంగా మంగళ వారం పాల్వం చ మండ లంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ కార్డులపై మహిళ లకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న మాట్లాడుతూ నేడు పెన్షన్ రావాలన్నా, దళితబంధు రావలన్నా అధికార పార్టీ బంధువులకు, వాళ్ల శ్రేయాభిలాషులకు తప్ప సామాన్యులకు ఏ బంధు పథకం వర్తించడం లేదన్నారు. ప్రభుత్వ పథకాలు రావాలంటే చేతులు తడపనిదే రావడం లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ ఇందిరమ్మ రాజ్యం వస్తుందని, ప్రతి పేదవాని కల నెరవేరుతుందన్నారు. ఆరు గ్యారంటీ కార్డులపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ కోఆర్డినేటర్ అమర్ జోహార్, మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు, అసెంబ్లీ కో ఆర్డినేటర్లు పాదిలి జ్యోతి, సరిత, దివ్య, నాగేశ్వరి, గౌరి, బ్లాక్ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మి, శ్రీలక్ష్మి, శారద, రాజేశ్వరి, భవాని, స్వర్ణ కుమారి, పద్మ, శిరీష, చిన్ని, సావిత్రి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో

### లక్ష తులసి అర్చన

పాల్వంచ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



నవభారత్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో తిరు నక్షత్ర ఉత్సవం సందర్భంగా లక్ష తులసి అర్చన మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శేషాచార్యులు, కృష్ణామాచార్యులు, రఘు తొండలావార్యులు, నర్సింహా చార్యులు, ఎంజిఎం ప్రసాద్, దేవాలయ కన్వీనర్ జ్ఞాన మారుతి ప్రసాద్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గణేష మండపంలో అన్నదానం

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాత వార్త

లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ కాలనీ పంచాయతీ రోడ్డులో ఏర్పాటు చేసిన శ్రీ విజయ విఘ్నేశ్వర నవరాత్రుల సందర్భంగా మంగళవారం అన్నదానం ఏర్పాటు చేశారు. ప్రముఖులు తాల్లూరి వెంకటేశ్వరరావు, వట్టి కొండ సాంబశివరావు, సత్యనారాయణ, ఉప సర్పంచ్, లగడపాటి రమేష్, పంచాయతీ కార్యదర్శి ముజాహిద్ పాషా, పల్లపోతు, సాయి, ఐసిడిఎస్ సిడిపిఓ కనకదుర్గ పాల్గొన్నారు. సౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా అధ్యక్షులు లోగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాసీం, విజయ్ కుమార్ ఉత్సవ కమిటీ సభ్యులకు సహకరించారు.

# కెసిఆర్ టిక్కెట్ ఇచ్చారు.. మళ్లీ ఆదరించండి

### రెట్టింపుగా పని చేస్తా : ఎమ్మెల్యే వనమా

పాల్వంచ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి కెసిఆర్ మరోమారు కొత్తగూడెం నియోజకవర్గ టిక్కెట్ ఇచ్చారని, మళ్లీ ఆదరించాలని, రెట్టింపుగా పని చేస్తానని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం పాల్వంచ పట్టణంలో సుడిగాలి పర్యటన చేశారు. వెంటేశ్వర హిల్స్ కాలనీ, బాపూజీ నగర్, కాంట్రాక్టర్స్ కాలనీ ప్రాంతాల్లో పాదయాత్రలు చేశారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడారు. కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల ఆనందమే తన ఆనందమన్నారు. 18 సంవత్సరాలు సర్పంచ్‌గా, ఎంఎల్ఎ గా, మంత్రిగా పని చేసి ప్రజలు మన్ననలు పొందినట్టు ఆయన తెలిపారు. ఏ మారుమూలకు వెళ్లినా తాను చేసిన అభివృద్ధి కనపడుతుందన్నారు. కొత్తగూడెం, పాల్వంచ లను జంట నగరాలకుగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. రెండు మున్సిపాలిటీల్లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సుందరమైన కలెక్టరేట్‌ను, జిల్లాకు మెడికల్, నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో తెలంగాణ రాష్ట్రం నెంబర్‌వన్ స్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేంద్రరావు, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ఎ.స్వామి, డిఇ, మురళి, ఎఇ రాజేష్, పబ్లిక్ హెల్త్ డి శ్రీనివాస్, పెద్దమ్మ గుడి చైర్మన్ మహిపతి రామలింగం, సొసైటీ వైస్ చైర్మన్ కాంపల్లి కనకేష్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు మంతపురి రాజుగౌడ్, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆచార్యులు, మండలాధ్యక్షులు మల్లెల రామ్మూర్తి, సింధుతపస్వి, బిఆర్ఎస్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, వై.రమణమూర్తి, కాల్వ ప్రకాశరావు, దాసరి నాగేశ్వరరావు, సకినాల రాము, ప్రసాద్, నరేందర్ రెడ్డి, బండి చిన్న, వెంకటేశ్వర్లు, రాజేశ్వరి, శేఖర్, నాగ, సమ్మయ్య, విజయ్, కొత్తపల్లి సోమయ్య, గుర్రం వెంకట రత్నం, నామా నవీన్, నవభారత్ ఆనంద్ పాల్గొన్నారు.

## తెలంగాణ ధీరోధాత్త మహిళ చాకలి ఐలమ్మ

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 26,ప్రభాతవార్త



తెలంగాణ పోరాట యోధురాలు, తెలంగాణ ధీరోధాత్త మహిళ చాకలి ఐలమ్మ అని పలువు కొనియాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం ఇందిరా నగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఐలమ్మ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ కనకదుర్గ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ పోషించిన పాత్రను విద్యార్థులకు పాఠశాల హెచ్ఎం జ్యోతిరాణి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు లోగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాసీం, టీచర్లు శౌరి ఇన్నయ్య, పాజియాతబ్సుమ్, ఎస్ఎంసి సభ్యులు మహాలక్ష్మి, కల్యాణి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గణనాథులకు పూజలు చేసిన బత్తుల అంజి

ములకలపల్లి, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :

ములకలపల్లి మండల కేంద్రంలో పంచాయతీ ఆఫీస్ సెంటర్, సుందరయ్యనగర్, రాజుపేట గ్రామాల్లో కొలువుదీరిన గణనాథులకు మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి మంగళవారం దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా మండపాల వద్ద నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ఆయన ప్రారంభించి స్వయంగా భక్తులకు అన్నం వడ్డించారు. నిమజ్జన సమయంలో నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సురభి రాజేష్, గుంపుల రవితేజ, వల్లెపు మహేష్, వేముల సంజి, గుంట్రు సాయి, పాల్గొన్నారు.

## రూ.33లతో ఎలా బతకాలి సిఎం సారూ

### మోకాళ్లపై నిలబడి మిడ్డే మీల్స్ వర్కర్స్ నిరసన

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ఒక కుటుంబం రూ.33లతో జీవించగలరా అని మిడ్డే మీల్స్ ఎఐటియూసి అనుబంధ సంఘం జిల్లా కార్యదర్శి సతేత్తనపల్లి విజయలక్ష్మి ప్రశ్నించారు. మంగళవారం ఎఐటియూసి ఆధ్వర్యంలో జరుగుతున్న మిడ్డే మీల్స్ కార్మికుల ధర్నాలో ఆమె మాట్లాడారు. వంట కార్మికులు ప్రభుత్వ పాఠశాలలో ఎదురుపెట్టి విద్యార్థులకు అన్నం పెడుతున్నారని అన్నారు. తెలంగాణ ఆడబిడ్డలకు సొమ్ము ఇవ్వకుండా కేసిఆర్ ప్రభుత్వం అనేక నెలలగా ఇబ్బందులు పాలు చేస్తుందన్నారు. తక్షణం పెండింగ్ బిల్లులు, వేతనాలు, ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా వంట కార్మిక సంఘం నాయకులు దాసులు పుష్పవతి, మంగ, ప్రభావతి, రాధ, విజయకుమారి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ స్థలాలు పరిరక్షించడంలో పాలనా యంత్రాంగం విఫలం

### స్పందించకుంటే భూకబ్జాదారుల నుంచి ప్రభుత్వ ఆస్తులను కాపాడుకుంటాం

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా

కొత్తగూడెంటౌన్, సెప్టెంబర్ 26,ప్రభాతవార్త



కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములు, సింగరేణి లీజు స్థలాలు, రెవెన్యూ భూములు కబ్జాకు గురవుతుంటే అధికార యంత్రాంగం మొద్దు నిద్ర నటిస్తోందని, అధికారుల తీరు పలు అనుమానాలకు తావిస్తోందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా అన్నారు. స్థానిక శేషగిరిభవన్‌లో మంగళవారం జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇండ్లు లేని పేద వర్గాలు నిలువ నీడకోసం గుడిసెలు ఏర్పాటు చేసుకుంటే వారిపై జులుం చేసి నానా రాద్దాంతం చేసే అధికార యంత్రాంగానికి ప్రభుత్వ భూములు ఆక్రమించి కోట్లు గడించే అక్రమార్కులుకనిపిండం లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములు ఆక్రమించుకుంటున్న వ్యక్తులకు పట్టాలు, రిజిస్ట్రేషన్లు ఎలా అవుతున్నాయో అధికారులే సమాధానం చెప్పాలన్నారు. సింగరేణి లీజు స్థలాలను సైతం కబ్జాదారులు వదలడం లేదని, దీనిపై సింగరేణి యాజమాన్యం ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. ఇప్పటి వరకు కబ్జాకు గురైన స్థలాలను అధికారులే స్వాధీనం చేసుకోవడంతో పాటు అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఖాళీస్థలాలను కబ్జాదారుల నుంచి కాపాడాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించని పక్షంలో ప్రభుత్వ స్థిరాస్తులను తామే కాపాడుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వ స్థలాలు, రెవెన్యూ భూములు వివరాలపై శ్వేత పత్రం విడుదల చేయాలని సాబీర్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బందెల నర్సయ్య, వై.శ్రీనివాసరెడ్డి సలిగంటి శ్రీనివాస్, జిల్లా నాయకులు మాచర్ల శ్రీనివాస్, సునావత్ గోవిందు, లక్ష్మి నారాయణ, గోనే మణి, బోయిన విజయ్ కుమార్. పి. సత్యనారాయణచారి, ఆజిత్ గోనే సురేష్, బరిగెల భూపేష్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మంటపాల్లో ప్రత్యేక పూజలు



లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 26 - ప్రభాతవార్త:

ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్‌కాలనీ సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ ఆధ్వర్యంలో వరసిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం జరిగిన పూజల్లో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పెద్ద కుమారుడు వనమా రాఘవేందర్‌రావు సతీమణి వనమా బేబిసరోజిని పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కొల్లు పద్మ ఆమెకు సాదరంగా స్వాగతం పలికారు. శాలువ కప్పి సత్కరించి పూలమాలలతో సన్మానించారు. అనంతరం ఆమె సమక్షంలో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. అదే విధంగా గతంలో పనిచేసి బదిలీ అయిన ఎంపీడీవో రామారావు తన భార్య పద్మతో పాటు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. కొల్లు పద్మ కుటుంబం తరపున వినాయక మంటపాలకు 179 కిలోల లడ్డూలను పంపిణీ చేయించినట్లు చెప్పారు. వంద మందికి ఒక్కొక్కరికి 25 కేజీల చొప్పున లడ్డూలను అందించారని, ఇవన్నీ కూడా వినాయక మంటపాల వద్ద సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొల్లు పద్మ కుమారులు సంపత్, సంతోష్, కోడల్లు పావని, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు 32 శాతం లాభాల వాటా ప్రకటనను స్వాగతించిన బీఎంఎస్

కొత్తగూడెం, సెప్టెంబర్ 26 - ప్రభాతవార్త:

సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ బీఎంఎస్ 2022-23 ఆర్థిక సంవత్సరం ముగిసినప్పటి నుంచి గత ఆరు నెలలుగా సంస్థ లాభాల వాటా ప్రకటించి కార్మికుల లాభాల వాటాగా 35 శాతం ప్రకటించాలని బీఎంఎస్ అనేక పోరాటాలు చేసింది. ఈ పోరాట ఫలితంగా 32 శాతం లాభాల ప్రకటనపై బీఎంఎస్ హర్షం ప్రకటిస్తుంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంస్థ సాధించిన లాభాలపై 35 శాతం లాభాల వాటా జాప్యం లేకుండా పంపిణీ చేయాలని ద్వారా సమావేశాల ద్వారా కార్మికులను జాగృతం చేస్తూ అనేక నిరసన, ఆందోళన, నిర్వహించడం విధితమే. 32 శాతం లాభాల వాటా ప్రకటించడాన్ని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ బీఎంఎస్ స్వాగతిస్తుందని అన్నారు. అదే విధంగా సింగరేణికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ట్రాన్స్‌కో, జెన్కో నుంచి రావాల్సిన బకాయిలు రూ.24,731.05 కోట్లు వెంటనే విడుదల చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని బీఎంఎస్ నాయకులు జీవీ కృష్ణారెడ్డి, మొగిలిపాక రవి, ఊట్ల గణేష్, నాగప్రసాద్‌లు కోరారు. కార్మికుల హక్కుల పరిరక్షణ సంస్థ సంరక్షణ కోసం నిరంతరం అవిశ్రాంతంగా పనిచేస్తూ సింగరేణికి రావాల్సిన బకాయిలు రూ.240 కోట్లు వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా బీఎంఎస్ కార్యదర్శి మాధవ్‌నాయక్, పవన్‌కుమార్‌లు కోరారు.

## వెంగన్నపాలెంలో అన్నదానం : పాల్గొన్న సీఐ

జూలూరుపాడు, సెప్టెంబర్ 26 - ప్రభాతవార్త:

వెంగన్నపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మంటపంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఐ శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎస్సై పురుషోత్తం, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్ర నరేంద్రకుమార్, సర్పంచ్ సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన శోభాయాత్రలో పాల్గొనాలని ఎమ్మెల్యేకు వినతి

కొత్తగూడెం, సెప్టెంబర్ 26 - ప్రభాతవార్త:



గురువారం కొత్తగూడెంలో జరగబోయే వినాయక నవరాత్రి నిమజ్జనం వీడ్కోలు మహోత్స వానికి హాజరుకావాలని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకు గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ ఆహ్వానం పలికారు. పాల్వంచలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి సత్కరించారు. శోభాయాత్ర ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కంచర్ల చంద్రశేఖర్, లక్ష్మణ్, దారా రమేష్, జల్లారపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ధీరోదాత్త మహిళ చాకలి ఐలమ్మ

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 26 - ప్రభాతవార్త:

తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతిని మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఇందిరానగర్‌కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. హెచ్‌ఎం మేకల జ్యోతిరాణి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీడీపీవో కనకదుర్గ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఐలమ్మ ధీరోదాత్తతను, పోరాట యోధురాలుగా ఆమె చేసిన పోరాట చరిత్రను, సాయుధ తెలంగాణ పోరాటంలో ఆమె పోషించిన పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐఎస్‌జీఎఫ్ జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాసీం, టీచర్లు శౌరి ఇన్నయ్య, షాజియా తబ్సుం తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాల అవకతవకలపై విచారణ జరిపించాలి

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 26 - ప్రభాతవార్త:



పట్టణ పరిధిలో ఇళ్ల స్థలాల పంపిణీలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలని బహుజన్ సమాజ్ పార్టీ ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి నాగయ్య గడ్డలో పర్యటించారు. సోమవారం ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీలో పెదనద ఎత్తున డబ్బులు చేతుల మారాయని, స్థానిక కౌన్సిలర్లు ఒక్కొక్కరి వద్ద నుంచి రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు వసూలు చేసి సొంత ఇల్లు ఉన్న వారికి, మున్సిపల్ పరిధిలో ఉంటున్న వారికి ఇంకో వార్డులో మంజూరు అయ్యేలా చేశారని ఆరోపించారు. ఇంటి పట్టాల కోసం జరగాల్సిన ఎంపిక ప్రక్రియ అలా కాకుండా స్తానిక ప్రజా ప్రతినిధులు సూచించిన వారినే అర్హుల జాబితాలో ప్రకటించారని ఆరోపించారు. అధికారులు విచారణ జరిపి ఇల్లు లేని పేదలకు న్యాయం చేయాలని, ఇంటి స్థలాల కోసం డబ్బులు వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, శనిగరపు నిరంజన్‌కుమార్, నాగుల రవికుమార్, నాని, సిద్దంకి మల్లేష్‌లు పాల్గొన్నారు.




## జెడ్పీ కార్యాలయంలో ఐలమ్మ జయంతి

కొత్తగూడెం, సెప్టెంబర్ 26 - ప్రభాతవార్త:



భూమి కోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక చాకలి ఐలమ్మ జయంతిని మంగళవారం జెడ్పీ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించారు. జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. జెడ్పీ సీఈవో విద్యాలత, జెడ్పీ వైస్ సీఈవో నాగలక్ష్మి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలు పరిరక్షించడంలో పాలనా యంత్రాంగం విఫలం

కొత్తగూడెం, సెప్టెంబర్ 26 - ప్రభాతవార్త:



కోట్లాది రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూములు, సింగరేణి లీజు స్థలాలు, రెవెన్యూ భూములు కబ్జాకు గురవుతుంటే అధికార యంత్రాంగం మొద్దు నిద్ర నటిస్తోందని, అధికారుల తీరు పలు అనుమానాలకు తావిస్తోందని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. స్థానిక శేషగిరి భవన్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇండ్లు లేని పేద వర్గాలు నిలువ నీడకోసం గుడిసెలు ఏర్పాటు చేసుకుంటే వారిపై జులుం చేసి నానారాద్ధాంతం చేసే అధికార యంత్రాంగానికి ప్రభుత్వ భూములు అక్రమించి కోటులన గడించే అక్రమార్కులు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు. ఈ సమావేశంలో బందెల నర్సయ్య, వై.శ్రీనివాసరెడ్డి, సలిగంటి శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, గోవిందు, లక్ష్మి నారాయణ, గోనె మణి, బోయిన విజయకుమార్, సత్యనారాయణ చారీ, అజీత్, గోనె సురేష్, బరిగెల భూపేష్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మంటపంలో టీబీజీకేఎస్ పూజలు

కొత్తగూడెం, సెప్టెంబర్ 26 - ప్రభాతవార్త:



రుద్రంపూర్ ఏరియా తిలక్‌నగర్‌లో శివ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మంటపంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ సందర్శించి పూజలు చేశారు. అదే విధంగా ఎర్రగడ్డ, రామవరంలోని నెహ్రూబస్తీ, 9వ వార్డులో ఉన్న గణేష్ మంటపాల్లో పాల్గొని పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. సర్పంచ్ గుమ్మడి సాగర్, నిమ్మల రాజేశ్వరరావు, వెజ్జాల శ్రీనివాస్, కలవల శ్రీనివాస్, కొమరయ్య, నిమ్మల సాగర్, మంతెన నరసింహారావు, గుండా విజయ్, పూజారి రఘు తదితరులు పాల్గొన్నారు.

# టెండర్లలో గందరగోళం

- డ్రైనేజీ నిర్మాణం జరిగేది ఎప్పుడు
- లెస్ కోడ్ చేసింది నిజమేనా.?
- అగ్ర జుని వద్ద జోరుగా రాయబేరాలు



**చంద్రుగొండ, సెప్టెంబర్ 26 - ప్రభాతవార్త:** చంద్రుగొండ మండల అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు మండల ప్రధాన సెంటర్ నుంచి జూలూరుపాడు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా లంకలవాగు వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర డ్రైనేజీ మూడు కోట్ల రూపాయల వ్యయంతో గత మూడు నెలల క్రితమే మ ంజూరు చేసినట్లు విలేఖరుల సమావే శంలో వారంలో పనులు కూడా మొదల వుతాయి. వీలైనంత త్వరగా ఆన్‌లైన్ టెండర్లకు పిలిచేందుకు అధికారులను సైతం ఆదేశించినట్లు తెలిపిన ఎమ్మెల్యే మెచ్చ ఆదేశాలను గత నెలలో ఆర్అండ్‌బీ అధికారులు ఆన్‌లైన్ టెండర్ల ప్రక్రియలో గందరగోళం మొదలైంది. ఈ గందర గోళంలో డ్రైనేజీ నిర్మాణం జరిగేది ఎప్పుడు ఆన్‌లైన్ టెండర్ అయి వారాలు గడుస్తున్నా ఓపెన్ ఎందుకు చేయడం లేదు అందులో అంత ర్యం ఏమిటి ఆరా తీసేందుకు వార్త రిపోర్టర్ ప్రయత్నించగా ఆశ్చర్యపోయే నిజాలు వెలుగులోనికి వచ్చాయి. ఆన్‌లైన్ అంటేనే అర్హులందరికి టెండర్ వేసే అవకాశం ఉంటుంది. ఆన్‌లైన్ ప్రక్రియ మొదలైంది. ఒకరు అంచనా ప్రతిపాదనల కన్నా ఒకరు వేస్తే మరొకరు అంచనా ప్రతిపాదనల కన్నా బాగా తక్కువ మరొకరు టెండర్లు వేసినట్లు తెలుస్తుంది.

**- అక్కడే అసలు కథ మొదలైంది...**

ఎవరైతే తక్కువ కోడ్ చేసినారో వారిని ఒప్పించి మెప్పించి చివరకు భయపెట్టి నీవు తప్పుకుంటే ఎక్కువ కోడ్ చేసిన నాకే వస్తుంది అంటూ బెదిరిస్తున్నట్లు సమాచారం. ఈ టెండర్ల లో ఇద్దరే పాల్గొనడంపై ఆంతర్యమే మిటని ఆ ఇద్దరు స్థానికులే ఎందుకయ్యారు. మిగిలిన వారు ఏమయ్యారు. అసలు టెండర్ ప్రక్రియలోనే ఏమైనా గోల్‌మాల్ జరిగిందా... లేక అధికా రులతో వీరే రింగ్ అయ్యారా.. ఆర్అండ్‌బీ అది కారులు ఎందుకు స్పందించడం లేదు ఎవరై నా టెండర్లలో లెస్ వేసినట్లు వాస్తవమైతే వారికి ఎం దుకు వర్క్ ఎందుకు ఇవ్వడం లేదు అధికా రుల ఇంట్రెస్ట్ ఏంటి... లేక ఆన్‌లైన్‌లో ఒక్కరే వేసి నట్లు అయితే వారికైనా ఎందుకు ఇవ్వడం లేదు.

**-ఇది ఇలా ఉండగా...**

లెస్ వేసిన వారిపై ఎక్సెస్ వేసిన వారు అధికారులకు వారు వేసిన పనులను గూర్చి చెడుగా ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అదే అధికారులకు తక్కువ కోవడ్ వేసిన వారు కూడా ఎక్కువ కోవడ్ చేసిన వారిపై జిల్లాలోనే కాక మండలంలో పెండింగ్ ఉన్న పనులపై ఫిర్యాదు చేసినట్లు తెలుస్తుంది.

ఇలా ఒకరిపై మరొకరు ఫిర్యాదు చేసుకున్న ఆర్అండ్‌బీ అధికారులు ఎందుకు స్పందించడం లేదు. ఇరువురు ఒకరిపై ఒకరు నీవు దొంగే అంటే నీవు కూడా దొంగే అనే విధంగా ఇరువూరు కాలయాపన చేస్తున్న ఇరువురు టెండర్లను క్యాన్సిల్ చేసే అధికారమున్న అధికారులు సైతం ఎందుకు క్యాన్సిల్ చేసి మరో మారు టెండర్లకు పిలవక పోవడంపై మండలం లో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇవన్నీ చూస్తే మండల ప్రజల్ని బకరాల్ చేస్తురా. ఇదిలా ఉండగా సదరు కాంట్రాక్టపై మండల ప్రజలు విమర్శలు వెల్లువ జోరందుకున్నాయి.

టెండర్లు దక్కించుకొని ఎలాంటి అనుభవం లేని వ్యక్తులకు వర్కులు అమ్ముకుంటూ కమీషన్ల రూపంలో అది అధికారులకు పర్సంటేజ్‌లు వీరు తీసుకుంటూ సంవత్సరాలు గడుస్తున్నా పూర్తి కాని వర్కులు మండలంలో కో కొల్లలుగా ఉన్నట్లు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. అలాంటి వారికి ఇవ్వడం వల్ల నాణ్యత లోపంతో పనులు చేయించడం వల్ల పనులు పూర్తికాక మునుపే కూలిన సందర్భాలు కూడా ఉన్నాయి. అంటూ అధికారులు గుర్తు చేశారు.

**ఇదే విషయంపై ఆర్అండ్‌బీ ఎస్ఈ వివరణ కోరగా...**

మండల ప్రధాన సెంటర్ నుంచి లంకాలవాగు వరకు ఇరువైపులా సైడ్ డ్రైనేజీ మంజూరు అయి న మాట వాస్తవమే. అందుకోసం మూడు కోట్లు నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఆన్‌లైన్ టెం డర్ ఇద్దరు వేసినట్లు తెలిపారు. ప్రజలు ఇబ్బం దులకు గురి చేస్తున్నారు కావున మరో రెండు మూడు రోజుల్లో టెండర్ ఓపెన్ చేయ బోతున్నట్లు అసంతృప్తితో వివరణ తెలిపారు.

## చాకలి ఐలమ్మ తెగువ తెలంగాణ మహిళా చైతన్యానికి ప్రతీక

**-మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



మాటల్ని తూటాలుగా మలిచి, దోపిడిదారుల గుండెల్లో ఫిరంగిగా పేలిన తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమైందని, తెలంగాణ తెగువకు నిదర్శనమని, మహిళా చైతన్యానికి ప్రతీక అని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ 128వ జయంతి సందర్భంగా ఖమ్మం మెడికల్ కాలేజీ వద్ద ఉన్న ఐలమ్మ విగ్రహానికి మంత్రి పువ్వాడ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచిన, చిట్యాల(చాకలి) ఐలమ్మ 128వ జయంతి సందర్భంగా మంత్రి ఘన నివాళులు అర్పించారు. ఆమె జయంతి, వర్ధంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఆమె చేసిన పోరాటానికి నిజమైన నివాళి అని అన్నారు. తెలంగాణ ఉద్యమ కారులను, తెలంగాణ పోరాట యోధులను ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఈ ప్రభుత్వం గొప్పగా గౌరవించుకుంటుందని వివరించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఐలమ్మ ప్రజాస్వామిక పోరాట స్ఫూర్తి ఇమిడి ఉన్నదన్నారు. చిట్యాల ఐలమ్మ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని, భావితరాలు గుర్తుంచుకునే విధంగా ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపడుతుందని తెలిపారు.



## కంపెనీస్థాయి చెస్, క్యారమ్స్ పోటీలు ప్రారంభం

**- ప్రారంభించిన జీఎం పర్సనల్ కవితా నాయుడు**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 26 - ప్రభాతవార్త:** కొత్తగూడెం కార్పోరేట్ ఏరియా కేసీవోఏ క్లబ్‌లో వర్క్‌పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యం లో 11 ఏరియాల నుంచి 6 జట్లు పాల్గొన్న కంపెనీ స్థాయి చెస్ అండ్ క్యారమ్స్ పోటీల ప్రారంభోత్సవ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా జీఎం పర్సనల్ ఈఈ, సీఎస్ఆర్ కవితా నాయుడు పాల్గొని క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా జీఎం పర్సనల్ కవితా నాయుడు పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. మంచి క్రీడా ప్రతిభతో స్నేహభావంతో క్రీడల్లో రాణించాలని అన్నారు. క్రీడలు అనేవి శారీరక దృఢత్వానికి, ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పర్సనల్ కే.శ్రీనివాసరావు, డీవైపీఎంలు సుశీల్‌కుమార్, కిరణ్‌కుమార్, జేబీ మోహన్, త్యాగరాజన్, పవన్‌కుమార్, యాకూబ్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు**



**కొత్తగూడెం, సెప్టెంబర్ 26 - ప్రభాతవార్త:** ఓటుహక్కు పొందిన ప్రతీ ఒక్కరూ బాధ్యతగా ఓటు వేయాలని జిల్లా అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు అన్నారు. పోలింగ్ ప్రక్రియలో భాగంగా ప్రతీ ఓటు చాలా విలువైందని అన్నారు. మంగళవారం ఐడీవోసీ సమావేశ మందిరంలో ట్రాన్స్ జెండర్లు, సెక్స్ వర్కర్లు ఓటరుగా నమోదు, ఓటుహక్కు వినియోగంపై నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటుహక్కు నమోదు చేసుకోవాలని, ఓటుహక్కు పొందిన ప్రతీ ఒక్కరూ బాధ్యతగా ఓటు వేయాలని, ట్రాన్స్ జెండర్లు, సెక్స్ వర్కర్లు తప్పనిసరిగా నూరు శాతం నమోదుతో పాటు నూరుశాతం ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. ఎన్నికల్లో ఒక్క ఓటు జయాపజయాలను నిర్ధారిస్తుందని అన్నారు. జిల్లాలో 93 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారని, వారిలో ఇప్పటికే 54 మంది ఓటుహక్కు కలిగి ఉన్నారని, వారిలో ఇంకనూ 39 మంది ఓటుహక్కు పొందాల్సి ఉన్నట్లు చెప్పారు. మన దేశంలో ఓటుహక్కు చాలా పవర్‌ఫుల్ అని, వజ్రాయుధం లాంటి ఓటుహక్కును ప్రతీ ఒక్కరూ వినియోగించు కోవాలని, జిల్లాలోని 1095 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఈవీఎంల ద్వారా ఓటుహక్కుపై నమూనా పోలింగ్ ప్రక్రియ నిర్వహిస్తున్నామని అన్నారు. ట్రాన్స్‌జెండర్లు అభీష్టం మేరకు ఫారం 8 ద్వారా ప్రత్యేక కేటగిరిలో నమోదుకు అవకాశం కల్పించినట్లు చెప్పారు. అనంతరం నూతన ఓటరు నమోదుకు ఫారం 6, ప్రత్యేక కేటగిరిలో నమోదు చేసేందుకు ఫారం 8లను అందజేశారు. ఈ సమావేశంలో డీఆర్‌వో రవీంద్రనాథ్, స్వీప్ నోడల్ ఆఫీసర్ త్రినాథ్‌బాబు, పీడబ్ల్యూడీ నోడల్ అధికారి లెనీనా, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ప్రసాద్, సెక్యూర్ ఎన్‌జీవో రాజేంద్రప్రసాద్, ట్రాన్స్‌జెండర్స్ జిల్లా అధ్యక్షులు ఈశ్వరమ్మలు పాల్గొన్నారు.

## తెలంగాణ మహిళల చైతన్యానికి, వీరత్వానికి ప్రతీక చాకలి ఐలమ్మ

**కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 26 - ప్రభాతవార్త:**



తెలంగాణ మహిళల చైతన్యానికి, వీరత్వానికి ప్రతీకగా వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం నిలిచిందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. చాకలి ఐలమ్మ 128వ జయంతిని పురస్కరించుకొని ఎస్పీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఏఆర్ విజయ్‌బాబు, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, సైబర్ క్రైమ్స్ డీఎస్పీ కృష్ణయ్య, ఏవో జయరాజు, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్లు నాగరాజు, రాజువర్మ, ఆర్ఐలు రవి, సుధాకర్, నరసింహారావు, డీసీఆర్‌బీ, ఐటీ, ఎస్‌బీ, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# వలపు వల

**భద్రాచలం క్రైం, ప్రభాతవార్త**



భద్రాచలం పట్టణంలో ఓ కిలేడీ పలువురిని బెదిరింపులకు గురిచేస్తూ డబ్బులు వసూలు చేస్తున్న ఉదంతం ఒకటి బయటకి పొక్కింది. ఎస్సై మధు ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన నాగమణి(35) అనే మహిళ ఫోన్ ద్వారా సమాజంలో గుర్తింపు ఉన్న మగవాళ్లను ఆకర్షించి ఇంటికి పిలిపించుకుని తనను రేప్ చేశావని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తా.. జైలుకు పంపుతా అంటూ బెదిరింపులకు పాల్పడుతోంది. కాగా ఇటువంటి బాధితుల్లో ఒకరు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం బయటకు వచ్చింది. సదరు మహిళ ఇదే తరహాలో పలువురిపై పోలీసులకు ఫిర్యాదు సైతం చేసింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ఇలా చాలా మంది తమ పరువు పోతుందని ఫిర్యాదు చేయడం లేదని, అటువంటి వాళ్లు ఎవరైనా ఉంటే తక్షణమే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.

# ఓటర్ జాబితాలను పకడ్బందీగా రూపొందించాలి

## ఈఆర్వోల సమక్షంలో ఎలక్టోరల్ రోల్ పరిశీలకులు, చీఫ్ రేషనింగ్ అధికారిణి బాల మాయాదేవి





**ఖమ్మం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** జిల్లాలో ఓటర్ జాబితాను పకడ్బందీగా రూపొందించాలని ఖమ్మం జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ పరిశీలకులు, చీఫ్ రేషనింగ్ అధికారిణి హైదరాబాద్ బి బాలమాయాదేవి మంగళవారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌తో కలిసి ఎస్ఎస్ఆర్ 2023కి సంబంధించి జిల్లాలో ఓటరు జాబితాలో సవరణలు, మార్పులు, చేర్పులు తొలగింపులు తదితర అంశాలపై ఈఆర్వోలతో సమీక్షించారు. ఈ సందర్భంగా పరిశీలకులు జిల్లాలో ఆయా దరఖాస్తుల పరిష్కారాం ఏ విధంగా చేశారు. ప్రాపర్‌గా చేశారా...? లేదా అన్న విషయాపై పరిశీలన చేశారు. డెత్ కేసుల విషయంలో ఓటర్ జాబితాలో అన్ని అప్డేట్ చేయాలన్నారు. బీఎల్‌వోలు ఆయా గ్రామాల్లో క్షేత్ర పరిధిలో పరిశీలించి, చనిపోయిన వారి వివరాలు, మరణ ధృవీకరణ, ఇతర వివరాలను సంబంధిత కుటుంబం నుండి గాని గ్రామ పంచాయితీ నుండి గాని సేకరించాన్నారు. తొలగింపులకు సంబంధించి ప్రాపర్‌గా జాగ్రత్తగా చేయాలన్నారు. ఫారం 7కు సంబంధించి నోటీసులు ఇవ్వాలని, వెరిఫై చేసి ధృవీకరణ తీసుకోవాలన్నారు. తిరస్కరించిన వాటికి సరైన కారణాలను పేర్కొనాలని సూచించారు. వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలన్న ఆలోచనతో కాకుండా, సమస్యలను పరిష్కరించాలని ఆలోచన చేయాలన్నారు. బీఎల్‌వో స్థాయిలోనే తప్పులు జరగకుండా చూడాలన్నారు. మరణించిన ఓటర్లను జాబితా నుండి తొలగించాల్సిన బాధ్యత ఏఈఆర్‌వో లదని, ఆమె తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గం వారీగా ఫారం 6,7,8లకు సంబంధించి సూపర్ చెక్ దరఖాస్తులను ఎలక్ట్రోరల్ రోల్ పరిశీలకులు, జిల్లా కలెక్టర్‌లు పరిశీలించారు. అనంతరం ఆమె ఫారం 6,7,8 సూపర్ చెక్ చేయాలని ఈఆర్‌వోలకు సూచించారు. చనిపోయిన డూప్లికేట్ ఓటర్ల తొలగింపు, మార్పులు, చేర్పుల విషయంలో పలు సూచనలు ఇచ్చారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ.... జిల్లాలో ఫారం 6,7,8లకు సంబంధించి 78051దరఖాస్తులు వచ్చినట్లు, 61650 దరఖాస్తులు పరిశీలన చేయడం జరిగిందని ఎలక్ట్రోరల్ రోల్ పరిశీలకులకు తెలిపారు. 2రోజుల లోగా అన్ని దరఖాస్తులను పరిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. మార్గదర్శకాల మేరకు దరఖాస్తుల సూపర్ చెక్ ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన అన్నారు. 47వేల ఎపిక కార్డులు జనరేట్ చేయగా ఇప్పటి వరకు 28వేల కార్డులు వచ్చినట్లు, వీటి పంపిణీకి చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి సత్యప్రసాద్, డి మధుసూదన్ నాయక్, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, ఆర్డీవోలు జి గణేష్, అశోక్, చక్రవర్తి, ఎస్డీసీ రాజేశ్వరి, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## జిల్లాలో ఎలక్టోరోల్ అబ్జర్వర్ పర్యటన

### పోలింగ్ కేంద్రాలను తనిఖీ

### చీఫ్ రేషనింగ్ అధికారినీ బాల మాయాదేవి

**ఖమ్మం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** ఖమ్మం జిల్లా ఎలక్ట్రోరోల్ అబ్జర్వర్ చీఫ్ రేషనింగ్ అధికారిణి హైదరాబాద్ బి బాల మాయాదేవి మంగళవారం జిల్లాలో పర్యటించి పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి కార్యాలయం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, కొణిజర్ల మండలం తనికెళ్ళ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, వైరా మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాల బూత్ లెవల్ అధికారులతో ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు చేపడుతున్న చర్యల గురించి అడిగారు. బూత్ లెవల్ అధికారికి ఎన్ని ఫారం 6,7,8లు వచ్చినవి. ఎన్ని తనిఖీలు చేసి వారి స్థాయిలో పరిష్కరించింది అడిగా తెలుసుకున్నారు. డెత్ ఓటర్లను ఏలా తొలగిస్తున్నది అడుగగా , పంచాయితీ కార్యదర్శుల నుండి మరణ ధృవీకరణ పత్రాలు పొంది, ధృవీకరించుకున్న తర్వాత తొలగింపుపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 18 నుండి 19సంవత్సరాలు, 19 నుండి 21సంవత్సరాలు, 30సంవత్సరాలకు పైబడినవారు ఎన్ని దరఖాస్తులు వచ్చింది. అడిగి తెలుసుకున్నారు. 30సంవత్సరాలకు పైబడినవారు దరఖాస్తు చేసుకుంటే జాబితాలో పేరు ఉన్నది. లేనిది ఆన్‌లైన్‌లో తనిఖీ చేయాలని, మరొకచోట పేరు ఉంటే, ఫారం 8ద్వారా దరఖాస్తు చేయించాలని పరిశీలకులు తెలిపారు. కొత్త కోడళ్ళు వచ్చిన చోట, వారి తల్లిదండ్రులుగ్రామాల్లో ఓటు ఉన్నది లేనిది తనిఖీ చేయాలని, అక్కడ లేకుంటే పారం 6, ఒకవేల అక్కడ ఓటు ఉంటే, ఫారం 8ద్వారా దరఖాస్తులు తీసుకోవాలని ఆమె అన్నారు. ఓటు హక్కు ఎంతో ఉన్నతమైనదని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందేలా చర్యలు తీసుకోవాలని ఎలక్ట్రోరల్ రోల్ పరిశీలకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్, ఖమ్మం అర్బన్ తహాశీల్దార్ సీహెచ్ స్వామి, అధికారులు, బిఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు మెరుగైన సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

### ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ : కలెక్టర్

**ఖమ్మం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** పేదలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మంగళవారం పేర్కొన్నారు. కలెక్టర్ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపీని పరిశీలించారు. ఫార్మసీ డిస్పెన్సరీని పరిశీలించారు. మందులు ఇచ్చి స్లిప్పులు తీసుకుంటున్నారని రోగులకు స్లిప్పులు ఇవ్వడం లేదని తెలపగా, రోగులకు మందులతో పాటు స్లిప్పులు ఇవ్వాలని, బయట మందులు కొనకుండా అన్ని మందులు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఆరోగ్య మహిళ విభాగాన్ని తనికీ చేసి రిపోర్టులు పరిశీలించారు. రోజుకు సరాసరిగా 10రిపోర్టులు చేస్తున్నట్లు తెలుపగా, రోజుకు 25కు పెంచాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా ప్రదాన అస్పత్రి సూపరింటెండెంట్ డా॥ వెంకటేశ్వర్లు, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పంట రుణమాఫీ ప్రక్రియ వారంలోగా పూర్తి చేయాలి

## రుణమాఫీ సమీక్షలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్



**ఖమ్మం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** పంట రుణమాఫీకి సంబంధించి ప్రక్రియ అంతా వారంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మంగళవారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణంతో కలిసి అధికారులతో పంట రుణమాఫీ పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వ రూ. లక్ష పంట రుణమాఫీ క్రింద కుటుంబానికి రూ. లక్ష పంట రుణమాఫీ వర్తిస్తుందన్నారు. పంట రుణమాఫీ పొందిన రైతులకు వంటరుణాల రెన్యూవల్ చేయాలన్నారు. మొదటి విడతగా రూ. 25వేల వరకు పంట రుణమాఫీకి గాను జిల్లాలో 20343మంది రైతులకు రూ. 26.015కోట్లు వారి వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. 2వ విడతగా రూ. 25వేల నుండి రూ. 50వేల వరకు ఉన్న పంట రుణమాఫీకి 22335మంది రైతులకు రూ. 70.004కోట్లు, 3వ విడత క్రింత రూ. లక్ష వరకు పంట రుణాలు ఉన్న 46415 మంది రైతుల ఖాతాల్లో రూ. 278.401 కోట్లు, మొత్తంగా 89,093మంది రైతులకు పంట రుణమాఫీ క్రింద రూ. 374.42కోట్లు వారి వారి ఖాతాల్లో జమ చేసినట్లు ఆయన అన్నారు. ఇందులో డీసీసీబీకి చెందిన 44వేల ఖాతాలకు రూ. 130కోట్లు జమ అయ్యాయని ఆయన తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు బ్యాంకర్ల నుండి జాబితా తీసుకొని పంట రుణాల రెన్యూవల్‌కి చర్యలు తీసుకోవాలని అన్నారు. జమ అయిన ఖాతాలు రైతుల వారీగా జాబితా చేయాలన్నారు. ఏఈవో క్లస్టర్ వారీగా, మండలాల వారీగా రోజువారి ప్రగతిని సమర్పించాలన్నారు. పంట రుణ మాఫీ అందని వారికి ఏ కారణం చేత జరిగింది. వారి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. మరణించిన రైతుల వివరాలు తీసుకొని ఆయా తహాశీల్దార్ల నుండి కుటుంబ సభ్యుల ధృవీకరణ పొంది, వారికి పంట రుణమాఫీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం మాట్లాడుతూ.... పంట రుణమాఫీ విడుదల మొత్తం సెలవు దినాల్లోనూ పనిచేసి 4రోజుల్లో పూర్తి చేయాలన్నారు. రైతులకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్, డీసీసీబీ సీఈవో వీరబాబు, ఎల్డిఎం శ్రీనివాసరెడ్డి, డీసీవో విజయకుమారి, ఇన్‌చార్జ్ డీఏవో సరిత, బ్యాంకర్లు, ఏడీఏలు, ఏవోలు, సొసైటీ సీఈవోలు, అధికారులు పాల్గొన్నారు.

## నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్‌ను కైవసం చేసుకున్న రెజొనెన్స్ విద్యార్థి

**ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :**



హైదరాబాద్ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో 24న జరిగిన నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ – 2023 కటా ఈవెంట్‌లో రెజొనెన్స్ కళాశాలకు చెందిన సయ్యద్ ఆదిల పాషా పాల్గొని గోల్డ్ మెడల్ ఛాంపియన్ షిప్‌ని కైవసం చేసుకున్నారని కళాశాల డైరెక్టర్స్ ఆర్వీ నాగేంద్రకుమార్, కొండా శ్రీధర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చదువుతో పాటు అన్ని రంగాలలో శిక్షణ ఇవ్వడం తమ కళాశాల ప్రత్యేకత అని తెలిపారు. మా కళాశాల పేరును అత్యుత్తమ స్థానంలో నిలిపినందుకు విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ సతీష్, భాస్కర్‌రెడ్డిలు విద్యార్థులును అభినందించారు.




## అత్యంత విలువైన ఆయుధం ఓటు

**ఎంపిడిఓ చంద్రశేఖర్**

*పినపాక, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*



ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన ఆయుధం ఓటుహక్కు అని, ప్రతి పౌరుడు దాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ చంద్రశేఖర్ అన్నారు. ఇ.బయ్యారం ఉన్నత పాఠశాల, శ్రీవిద్య జూనియర్ కళాశాల, రాధిక హైస్కూల్ విద్యార్థులకు ఓటుహక్కు అవశ్యకతను ఆయన వివరించారు. ఇ.బయ్యారం పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఓటు హక్కు ప్రాధాన్యం తెలిపేందుకు ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. 2023 అక్టోబర్ 31 వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కును వినియోగించుకుంటామని యువత, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జైపాల్ రెడ్డి, శ్రీవిద్య జూనియర్ కళాశాల కరస్పాండెంట్ , ప్రిన్సిపాల్ నిరోషా రెడ్డి, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేగా విష్ణు ట్రస్ట్ ఆర్థిక సహాయం

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26 :*



మణుగూరు మండలం కూనవరం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న తుర్రం రాజకుమారిని మంగళవారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సతీమణి రేగా సుధారాణి పరామర్శించారు. అనంతరం రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏనిక ప్రసాద్, కో ఆర్డినేటర్ బుద్దరాజు నవీన్‌బాబు, అట్టం లక్ష్మన్‌రావు, రేగా రవి, గుంటక ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

**వాలీబాల్ కిట్ పంపిణీ :** మణుగూరు మండలం కొత్తమల్లెపల్లి గ్రామంలోని యువకులకు మంగళవారం రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సతీమణీ రేగా సుధారాణి చేతుల మీదుగా వాలీబాల్ కిట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**రక్తదానం..:** మణుగూరు మండలం బాపనకుంట గ్రామానికి చెందిన చీమల భద్రమ్మ అనే మహిళకు బ్లడ్ అవసరం ఉండటంతో రేగా బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో సోమవారం రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రేగా సుధారాణి, కత్తి రాము, బానోతు సతీష్, నాగరాజు, గోపి, ప్రవీన్, సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీకి రూ.20 కోట్లు నిధులు మంజూరు

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26 :*

మణుగూరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తెలిపారు. ఆయన మంగళవారం "ప్రభాతవార్త"తో మాట్లాడారు. పినపాక నియోజకవర్గ అభివృద్ధితోపాటు మణుగూరు మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరిన వెంటనే రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ వెంటనే నిధులు ఇచ్చారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం వెంటనే మున్సిపాలిటీకి రూ.20 కోట్లు నిధులు



ఇవ్వడం జరిగిందన్నారు. మున్సిపాలిటీకి వచ్చిన రూ.20 కోట్ల నిధులు అసంపూర్తిగా ఉన్న డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టుకు కేటాయిస్తానని అన్నారు. మణుగూరు మున్సిపాలిటీకి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

*అశ్వాపురం, సెప్టెంబర్26, ప్రభాతవార్త.*



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు (చిట్యాల)చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు మంగళవారం మొండికుంట పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మర్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించారు. ముందుగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ భూమి, భుక్తి, వెట్టిచాకిరి నుండి విముక్తికోసం లాఠీలను, తూటాలను లెక్కచేయకుండా ఈ భూమి నాది, పంట నాది మధ్యలో నీ పెత్తనమేందంటూ మాటల తూటాలతో మహిళల్లో చైతన్యం రగిలించి కూలీలను, రైతులను ఏకతాటిమీదికి తీసుకొచ్చి దొరల ఆగడాలను విస్నూర్ దేశ్‌ముఖ్ దౌర్జన్యాలను ఎదిరించిన వీరనారిగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్, రజకసంఘం నాయకులు చెన్నూరి వెంకన్న, అవనిగంటి సమ్మయ్య, రేపల్లె రాములు, రాసమల్ల ఎల్లయ్య, చిటికెన రమేష్, శిరీష, ధనమ్మ, సోమారపు పద్మ, ఎస్ఎంసి చైర్మన్ కందాల ఈశ్వర్, గ్రామస్తులు పులసాని సత్యనారాయణరెడ్డి, మిట్టకంటి వెంకటరెడ్డి, డేరంగుల శేఖర్, దారపు శ్రీను, పాటి మన్మధరెడ్డి, నూతలపాటి వెంకటేష్, మిట్టకంటి సురేందర్‌రెడ్డి, నూతలపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26 :*

మణుగూరు మండలంలో వినాయక నవరాత్రుల్లో భాగంగా మండపాల్లో శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామికి మంగళవారం భక్త జనం అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మణుగూరు పట్టణంలోని కూరగాయల మార్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో విఘ్నేశ్వరునికి మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు, సీఐ బాలాజీ వర ప్రసాద్, ఎస్సై శ్రీనివాస్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీపై అసత్య ప్రచారం మానుకోవాలి

**-మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26 :*

కొందరూ అధికార పార్టీ నాయకులపై అబద్దాలు చెబుతూ అసత్య ప్రచారాలు చేస్తూ బురద చల్లుతున్నారని మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి అన్నారు. మంగళవారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో వారు విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసం అధికార పార్టీ నాయకులపై కాంగ్రెస్ పార్టీ నాయకులు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఎవరూ ఏంటో తెలుసన్నారు. ఆధారాలు లేకుండా అనవసరంగా అధికార పార్టీ నాయకులపై అసత్య ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం అన్నారు. దమ్ముంటే అంబేద్కర్ సెంటర్‌కు వచ్చి ఆధారాలతో నిరూపించాలని సవాల్ విసిరారు. మునిగెల పిచ్చెమ్మ భూమి ఎవరూ కబ్జా చేశారో ఆధారాలు ఉంటే చూపించాలన్నారు. అంతే తప్ప రాజకీయ లబ్ధికోసం, ఓట్ల కోసం అర్ధరహితమైన, అనవసరపు ఆరోపణలు మానుకోవాలన్నారు. అఖిల పక్షం పేరుతో కొందరు నాయకులు వెకిలి మాటలు మాట్లాడుతున్నారని, నిజాలు తెలుసుకోకుండా మాట్లాడితే సహించేది లేదన్నారు. ఈ సమావేశంలో మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, వట్టం రాంబాబు, జావీద్‌పాషా, రమ్య, తుంగల చంద్రకళ, తాతా మాధవీ, రామాదేవి, బాబురావు, ప్రభుదాసు, రవి, రమణ, రవి, శ్రీనివాసరావులు పాల్గొన్నారు.



# మణుగూరు మున్సిపాలిటీలో అనేక సమస్యలు

**-డ్రైన్లు అన్ని చెత్తచెదారంతో నిండిపోయాయి**

**-పినపాక మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26 :*

మణుగూరు మున్సిపాలిటీలో అనేక సమస్యలు ఉన్నాయని మున్సిపాలిటీని చూస్తే ఆశ్చర్యం, బాధ కలుగుందని పినపాక మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు కిన్నెర కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మణుగూరు మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో సుమారు 13 రోజుల పాటు గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించడం జరిగిందని,



ఈ పాదయాత్రలో ప్రజల నుండి అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని అన్నారు. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మున్సిపాలిటీ పరిస్థితి తయారైందన్నారు. ప్రతి డ్రైన్ చెత్తచెదారంతో నిండిపోయి మురికి కూపంగా మారి కంపు కొడుతున్నాయని అన్నారు. ఐదేండ్లుగా మున్సిపాలిటీని ఎవరూ పట్టించుకోలేదన్నారు. మంచినీటి సమస్య, రోడ్డు సమస్యలు అనేకం ఉన్నాయని అన్నారు. అనేక మందికి పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు రాక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. డ్రైనేజీ సమస్యలతో మురికి నీరు రోడ్లపైకి చేరి దోమలు విపరీతంగా పెరిగిపోయి ప్రజలు మలేరియా, డెంగ్యూ వంటి విషజ్వరాల భారిన పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాల పేరిట పార్టీలో ఉన్నవారికే లబ్ధిచేకూరుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలు పార్టీ నాయకుల పథకాలుగా మారాయని, అర్హులైన వారికి అందడం లేదన్నారు. మండలంలో మునిగెల పిచ్చెమ్మ భూమిని జడ్పీటీసీ, అధికార పార్టీ నాయకులు కబ్జా చేసిన అధికారులు నోరు మెదపడం లేదన్నారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్స్, 6 గ్యారంటీ కార్డ్స్ పథకాలను ప్రజలకు వివరించడం జరిగిందని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఖచ్చితంగా అధికారంలోకి వస్తుందన్నాని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు అన్ని రకాలుగా మేలు జరుగుతుందన్నారు. మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేవీ రావు, సామా శ్రీనివాసరెడ్డి, సుబ్బారెడ్డి, వెంకట్రావ్‌గౌడ్, పల్లపు తిరుమలేష్, పాల్వంచ రాములు, తరుణ్‌రెడ్డి, కనకయ్య, మాదాడి రాజేష్, కటుకూరి శ్రీను, చంద్రశేఖర్, పాతూరి వెంకన్న, మధుకుమార్‌లు పాల్గొన్నారు.

## అత్యవసర చికిత్స కోసం ఎల్‌వోసి చెక్కు పంపిణీ



*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26 :*
ఆళ్లపల్లి మండలానికి చెందిన కె.కిషన్‌కు అత్యవసర చికిత్స నిమిత్తం ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన లక్ష రూపాయలు విలువ గల ఎల్‌వోసీ చెక్కు మంగళవారం హైద్రాబాద్ అసెంబ్లీ చాంబర్‌లో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26 :*
అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యచారి అన్నారు. ఆయన మంగళవారం మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మె శిబిరం సందర్శించి సీపీఐ మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని అంగన్‌వాడీ ఉద్యోగులు ఆందోళన నిర్వహిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, అంగన్‌వాడీ ఉద్యోగులు విజయకుమారి, సుల్తానా, విజయ, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విజయ విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు



*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26 :*
మణుగూరు మండలం, పట్టణంలో వినాయక నవరాత్రుల్లో భాగంగా సుందరయ్యనగర్, కొండాయిగూడెం గ్రామాల నందు ఏర్పాటు చేసిన మండపాల్లోని శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామిని మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సతీమణి రేగా సుధారాణి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మామిడిపల్లి సీతారాములు, ప్రసాద్, పారిజాతం శ్రీనివాస్, సతీష్, తాళ్లపల్లి రజిత, బోశెట్టి రవి ప్రసాద్, గుర్రం సృజన్, బోయిళ్ల రాజు, దేగల సంపత్‌కుమార్, అట్టం లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ, ఆశావర్కర్ల డిమండ్‌లు పరిష్కరించాలి

*పినపాక, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*
అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు చేస్తున్న నిరవధిక సమ్మెకు ఆయన మంగళవారం మద్దతు తెలిపారు. అంగన్‌వాడీలు అందిస్తున్న సేవలను బిఆర్ఎస్ ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు. కరోనా సమయంలో వారు అందించిన సేవలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిం దన్నారు. అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, వారి డిమాండ్లను వెంటనే అమలు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో పేరం వెంకటేశ్వర్లు, కొమురం రాములు, కొడాలి కృష్ణ, నవ్వాతి శ్రీను, బండారి సాంబయ్య, గుడిబండి మదుసూదన్ రెడ్డి, పడాలరాము, మద్దెల సమ్మయ్య, ఆరె నవీన్, బూర రవి, అబ్దుల్ హమీద్ పోలిశెట్టి శ్రీను, సోడే కృష్ణ, తోలేం అర్జున్, పడిగా వీరబాబు, పండ రమేష్ పాల్గొన్నారు.

## గణేషుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి ముద్రగడ వంశీ



*ఇల్లందు,అర్బన్ సెప్టెంబర్26,ప్రభాతవార్త:*
పట్టణంలో 2వ వార్డులో కోలుదీరిన గణేషుడిని ఇల్లందు నియోజకవర్గం కోర్డినేటర్ ముద్రగడ వంశీ మంగళవారనం దర్శించుకున్నారు.ఈ సందర్భగవిగ్నేశ్వేరికి ప్రత్యేక పూజుల నిర్వహించారు.అనంతరం నిర్వహించగ అ కార్యక్రమాన్ని అయన ప్రారంభిచారు.నిర్వహకులకు ఆర్థిక చేయుతను అందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట టీఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యాక్షుడు చాందవత్ రమేష్,నాగరాజు,తివారీ,శ్రీవేద్,రఘు,దాసరి గోపాకృష్ణ,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## గణేషుడికి ప్రత్యేక పూజల చేస్తున్న సింగరేణి జీఎం జాన్ ఆనంద్



*ఇల్లందు,అర్బన్,సెప్టెంబం25,ప్రభాతవార్త:*
సింగరేణి అధ్వర్యంలో వైస్‌సీఓఏ కొలుదీరిన గణేషుడికి ఇల్లందు ఏరియా సింగరేణి జీఎం జాన్ ఆనంద్,సతీమణి,మిన్ని ఆనంద్‌లు మంగళవారంప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగ 1000 నామాల గరిక పూజను నిర్వహించారు.అనంతరం పలువురు తీసుకోని వచ్చిన 108 రకాల ప్రసాదాలనుగణేషుడికి సమర్పించారు.ఈ సందర్భంగ కార్మికులు,అదికారులు వారి కుటుంబ ఆయు ఆరోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆ గణేషుడిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు వారి కుటుంబ సమేతంగ పాల్గొన్నారు.

## నిరుపేదలకు దళితబంధు వర్తింపజేయాలి



*అశ్వాపురం,సెప్టెంబర్26,ప్రభాతవార్త.*
కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళితబంధు నిరుపేదలకు వర్తింపజేయాలని కోరుతూ మంగళవారం దళిత హక్కుల పోరాట సమితి నాయకులు తహశీల్దార్ ఎం రమాదేవికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులకు ఎమ్మెల్యే,ఎంపి సూచించినవారికే దళితబంధు అందజేస్తున్నారని,దళితబంధు పథకం అమలులో వారి జోక్యం లేకుండా చూడాలని,గతంలో ఎస్సీ కార్పోరేషన్ ద్వారా రుణాలు పొందినవారిని అనర్హులుగా ప్రకటించాలని,గృహలక్ష్మి పథకంలో దళితులకు 20శాతం వర్తింప జేయాలని కోరారు.వినతిపత్రం అందజేసినవారిలో సీపీఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్,ఏఐటీయూసీ నాయకులు మేలపుర సురేందర్‌రెడ్డి,ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్‌సాయి,దళితహక్కుల పోరాట సమితి మండల నాయకులు చెలికాని శ్రీనివాస్,ఇరుగు శ్రీకాంత్,నరసయ్య,రాము,సురేష్,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## నియోజకవర్గంలో కర్ణాటక మాజీమంత్రి పరమేశ్వర్ నాయక్ పర్యటన



*ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 26 - ప్రభాతవార్త:*
ఇల్లెందు పట్టణంలోని ఆల్‌మైటీ ఫంక్షన్ హాల్‌లో ఇల్లెందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ, బ్లాక్, మండల, కాంగ్రెస్ అద్యక్షులు, ముఖ్య నాయకులు, క్రియాశీలక కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కర్ణాటక మాజీ మంత్రి, ఏఐసీసీ మహాబాద్ పార్లమెంటరీ పరిశీలకులు పీటీ పరమేశ్వర్ నాయక్ పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ గురించి గెలుపు ఓటముల గురించి దిశానిర్దేశం చేశారు. ఇంకా టికెట్ ఎవరికీ కన్ఫార్మ్ చేయలేదని అన్నారు. అభ్యర్థులే పోటీకి అర్హులుగా పరిగణింపబడతారని అన్నారు. ప్రోటోకాల్ పాటించని బ్లాక్ అధ్యక్షులు, దీంతో సభా రసాభాసగా మారి కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు ఉంటుందని మరోసారి నిరూపితమైంది. ఇల్లెందు నియోజకవర్గానికి ధరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులను కార్యకర్తలను, ఏఐసీసీ పరిశీలకులకు పరిచేయం చేయడంలో విఫలమయ్యారు. కొందరిని పరిచయం చేసి, మరికొందరిని పరిచయం చేయకపోవడంతో ఏఐసీసీ పరిశీలకులు సమక్షంలో నిల్చొని జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేస్తూ హాల్ నుంచి బయటకు వెళ్లిపోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య, ఆంగోత్ నామోదర్ నాయక్, జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, దానియేలు, పులి సైదులు, శ్రీరాంరెడ్డి గోపాల్‌రెడ్డి, లక్కినేని సురేందర్, కమల, బానోత్ శారద పాల్గొన్నారు.


## ఆరోగ్య ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



*ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 26 - ప్రభాతవార్త:*
ఆరోగ్య శాఖలో పనిచేస్తున్నఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య అన్నారు. పట్టణంలోని మెయిన్‌రోడ్ గవర్నమెంట్ స్కూల్ దగ్గర గత కొన్ని రోజులగా చేస్తున్న సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపారు. వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. రూ.18 వేలు గౌరవ వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కలినపంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు నామోదర్ నాయక్, దానియేల్, పులి సైదులు, మహిళా నాయకఉలు బానోత్ శారద ఉన్నారు.



## వినాయకుడిపై ప్రేమ కందాళ ఉపేందర్‌రెడ్డిపై ప్రేమ ఒకే విధంగా చూపిస్తున్నారు...



*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :*

పాలేరు నియోజకవర్గంలో కందాల ఉపేందర్‌రెడ్డిపై చూపిస్తున్న ప్రేమ వినాయకుడిపై చూపిస్తున్న ప్రేమ సమానంగా ఉందని వారి ఆదరరణకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేమని ఇక పాలేరు ప్రజలకు మరీంత సేవ చేసేందుకు వినాయకుడి దీవెనలతో ఆయురారోగ్యాలు కల్పించాలని కందాళ దీప్తి అన్నారు. సుమారు 5రోజుల నుంచి నియోజకవర్గంలోని 4మండలాల్లో మా ఉటుంబ సభ్యులంతా గణేష్ మండపాలకు ఒక్కొక్క మండపానికి రూ. 10వేలు చొప్పున కమిటీ సభ్యులకు అందిస్తూ వినాయక ఉత్సాహాలను ఘనంగా నిర్వహించుకోవాలని, విరాళాన్ని అందిస్తున్నామని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కందాల ఉపేందర్‌రెడ్డి పాలేరు నుంచి టీఆర్ఎస్ పార్టీ తరుపున పోటి చేస్తున్న సందర్భంగా ఆయనను భారీ మెజార్టీతో గెలిపించి మరల ఇదే సంవత్సరం గణేష్ ఉత్సవాలను ఇంతకన్నా ఘనంగా జరుపుకునేందుకు సహకరిస్తారని భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అద్యక్షుడు భాషబోయిన వీరన్న, డీసీసీబీ డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ, పిండిప్రోలు ఎంపీటీసీ పలుగుజ్జు వెంకటేశ్వర్లు, సొసైటీ వైస్ చైర్మన్ రామకూరి రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు పరికపల్లి చంద్రశేఖర్, పసలాది ముత్తయ్య, యూత్ నాయకులు చామకూరి శరత్,బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఐదు పంచాయితీలకు ఇంకుడు గుంటలు మంజూరు

*కామేపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలంలో 5పంచాయితీలకు ఇంకుడు గుంటలు మంజూరైనట్లు ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి మంగళవారం తెలిపారు.మండల పరిధిలోని బాసిత్‌నగర్, బర్లగూడెం, రామకృష్ణాపురం, పొన్నెకల్, జగన్నాథ్‌తండా పంచాయితీలకు ఇంకుడు గుంటలు మంజూరు అయ్యాయని తెలిపారు.నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని కోరారు.పూర్తి చేసిన లబ్ధిదారులకు బిల్లులను సకాలంలో చెల్లించడం జరుగుతుందన్నారు.ఇంకుడు గుంటల నిర్మాణ విషయంలో పంచాయితీ సర్పంచులు, కార్యదర్శులు, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

## వినాయకునికి మల్లిబాబు యాదవ్ పూజలు



*కామేపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :*

డీసీసీబీ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ మేకల మల్లిబాబు యాదవ్ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని మంగళవారం పూజలు నిర్వహించారు.మండల పరిధిలోని కొత్త లింగాల గిలకల బావి సెంటర్‌లో గణేష్ మండపం వద్ద భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మేకల మల్లిబాబు యాదవ్‌ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

## బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు

*కామేపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామానికి చెందిన బాలు అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ మంగళవారం తెలిపారు.అత్యాచారయత్నం కేసు విషయమై రాజీ పడాలని బెదిరింపులకు పాల్పడినట్లు గ్రామానికి చెందిన ఆంగోత్ లాలు ఫిర్యాదు చేయటంతో అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.సోదరుడు మంగ్యా ప్రోత్సాహంతో బాలు ఈ చర్యకు పాల్పడినట్లు బాధితుడు ఆరోపిస్తూ ఫిర్యాదు చేయడం జరిగింది.దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

## సమ్మె నోటీస్ అందజేసిన కంప్యూటర్ ఆపరేటర్లు



*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:*

ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు నేటి నుండి సమ్మెలో పాల్గొననున్నారు. ఈ మేరకు మంగళవారం ఆపరేటర్లు స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, ఎంపిడిఓ శ్రీనివాసరావులకు సమ్మె నోటీస్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆపరేటర్లు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామస్థాయిలో ప్రతీ ఒక్కరికి అన్నిరకాల సదుపాయాలను అందించాలని ఈ పంచాయతీ అనే కార్యక్రమాన్ని మొదలుపెట్టగా ప్రతీ ఒక్క పనిని కంప్యూటరీకరణ చేస్తున్నామన్నారు. పంచాయతీలో జరిగే ప్రతీ పనిలో ప్రధాన పాత్ర పోషిస్తున్న మాకు పే స్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, మహిళ ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రశూతి సెలవులు ఇవ్వాలని, ఆరోగ్య భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆపరేటర్లు మనోహర్, వెంకట్రావ్, రాజేశ్వరి, నాగదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలి



*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:*

చాకలి ఐలమ్మ స్ఫూర్తితో రజకులంతా హక్కులు సాధించుకునేందుకు ముందుకు సాగాలి అని రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు ముదిగొండ రాంబాబు పేర్కొన్నారు. మండల కేంద్రం అశ్వారావుపేటలో మంగళవారం చాకలి ఐలమ్మ 128వ జయంతి వేడుకను జరిపారు. ఈ క్రమంలో స్థానిక మైసమ్మ గుడి నుండి పట్టణ ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించి రెవెన్యూ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం రజక వృత్తిదారుల సమస్యలుప రిష్కరించాలని కోరుతూ డిటికి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వం 50ఏళ్ళు దాటిన వారికి పెన్షన్ ఇవ్వాలని, రూ.1లక్ష రుణాలు అందజేయాలని, గృహలక్ష్మి పథకం ద్వారా స్థలాలు ఇవ్వాలని, ధోబిఘాట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బుక్కూరి బుచ్చిబాబు, ఒచర్ల శ్రీనివాస్, శివకుమారి, రామకృష్ణ, ప్రదీప్, రాంబాబు, నాగయ్య, సాయి, నాగేశ్వరావు, ఆదినారాయణ, అప్పన్న, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌ఎంను సత్కరించిన ఎంపిపి



*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:*

స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్లష్టర్ ప్రధానోపాధ్యాయురాలు పి హరితను మంగళవారం ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి సత్కరించి జ్ఞాపిక అందజేశారు. హెచ్‌ఎంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆమె స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. దీంతో ఎంపిపి ఆమెను సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి ప్రభాకరాచార్యులు, నార్లపాటి రాములు, జుజ్జూరపు రాంబాబు, కుమారి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




## భక్తిశ్రద్దలతో 108 పర్యాయాలు హనుమాన్ చాలీసా



*దమ్మపేటరూరల్,సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :*

స్థానిక పట్టణంలోని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి వారి ఆలయంలో మంగళవారం హనుమాన్ భక్తులు 108 పర్యాయాలు హనుమాన్ చాలీసా పారాయణ భక్తి శ్రద్దలతో గావించారు. గత కొన్ని సంవత్సరాల క్రితం ఇట్టి పారాయణ చేయాలంటే వయోవృద్దులు దేవాలయంలో ప్రతిరోజు గంట సేపు కాలక్షేపంగా భజనలు చేసేవారు. యువతులు ,మధ్య వయస్కులు హనుమాన్ చాలీసా పారాయణలో పాల్గొనడం పలువురికి ఆశ్చర్యం కలిగించింది. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని లోక కళ్యాణార్ధం అత్యంత భక్తి శ్రద్దలతో నిస్వార్ధంగా చేస్తున్న పారాయణలు పలువురిని ఆకట్టుకున్నాయి. 108 పర్యాయాలు ఏకదాటిగా ఉదయం 9 గంటలనుండి ప్రారంభించి, మధ్యాహ్నం 3 గంటలవరకు ఒకే స్వరంతో పారాయణ చేయడమనేది శ్రేష్టమని భక్తులు తెలిపారు. ఆలయ కార్యదర్శి పసుమర్తి సత్యనారాయణ, రాధిక దంపతులు చేత నిర్వహించబడిన కార్యక్రమంలో స్థానిక పట్టణ ప్రముఖులు, ఆర్యవైశ్యులు పారాయణ గావించారు. కార్యక్రమంలో హనుమాన్ భక్తబృందం సభ్యులు కొండపల్లి నాగవర్ధనమ్మ, భక్త బృందం సభ్యులు లక్ష్మీ, శకుంతల,చంద్ర,దేవి,ప్రసన్న,శ్రావణి, శారధ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఐలమ్మ జయంతి వేడుక



*అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:*

ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదేశాల మేరకు స్థానిక క్యాంప్ కార్యాలయంలో మంగళవారం చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత, తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత ఐలమ్మ అని అన్నారు. పెత్తం దారులకు వ్యతిరేకంగా పోరాడిన ధైర్యశాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, మోహన్‌రెడ్డి, యుఎస్ ప్రకాషరావు, వెంకన్నబాబు, సుదర్శనరావు, టౌన్ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, బజారయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచితంగా చేప పిల్లల పంపిణీ

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం నేడు మండల కేంద్రం అశ్వారావుపేటలో జరుగుతుందని మత్స్యశాఖ అధికారులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మత్స్యశాఖ ద్వారా మండలంలోని మత్స్యకారులకు పలు రకాల చేప పిల్లల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

# క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలి...

**కారేపల్లి, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త :**
క్రీడలలో గెలుపు ఓటములు సహజమని ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని తెలుపుతూ నేటి ఓటమి రేపటి గెలుపుకు పునాది కావాలని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల బాలికల ప్రిన్సిపాల్ ఎం శైలజ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిలో గ మైనార్టీ గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న 2వ జిల్లా స్థాయి జోన్ పోటీల్లో భాగంగా మంగళవారం వివిధ క్రీడల్లో పోటీలు నిర్వహించారు. వీటిలో పలు విభాగాలలో అండర్ 14, అండర్ - 17లో పగురుపందెం పోటీలో 200, 400, 600నిర్వహించారు. అదే విధంగా షార్టుపుట్, ఖోఖో, కబడ్డి, వాలీబాల్, టెన్నికాయడ్ ఆటలు గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.... కార్పొరేట్ విద్యా మోజులో పడి క్రీడలు పట్ల ఆసక్తిని తగ్గించి చదువు తప్ప వేరేది లేదని క్రీడలకు దూరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవితంపై ఆశను కలిగించి ఓటమి నుంచి గెలుపుకు నాంది పలికేలా క్రీడలు దోహదపడతాయన్నారు. ఒకరు కలిసి సాధించలేని ఏ పని అయినా నలుగురు కలిసి సాధిస్తామని క్రీడల్లో ముఖ్యంగా టీం స్పిరిట్‌తో విజయం సాధ్యమవుతుందన్నారు. జీవితానికి కావాల్సిన మెలకువలను క్రీడలు అందిస్తాయని అది మంచి సమాజానికి దోహదం చేస్తుందన్నారు. క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించేలా కృషి చేస్తామన్నారు. క్రీడల వలన స్నేహభావం పెరుగుతుందని జిల్లాలో ఎందరో



అణిముత్య క్రీడాకారులు ఉన్నారని అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రత్యేక తర్ఫీదు కల్పిస్తామన్నారు. క్రీడాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహద పడతాయని, గెలుపు ఓటమిలు ఒకేలా స్వీకరించాలని క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఆఫీసర్ సీతారాములు, బాబుసాహెబ్, కొత్తగూడెం మైనార్టీ పాఠశాల ప్రిన్సిపాల్ బి పాషా, బూర్గంపాడ్ మైనార్టీ ప్రిన్సిపాల్ హిమబిందు తదితరులు పాల్గొన్నారు.




# ఎంఈవోకు సమ్మె నోటీసు ఇచ్చిన మధ్యాహ్న భోజనం కార్మికుల సంఘం



**కారేపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :**
వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మికులు ఈ నెల 28 నుంచి నిరవధిక సమ్మె చేస్తామని తెలుపుతూ మంగళవారం ఎండీవోకు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ.... మధ్యాహ్నం భోజనం కార్మికులకు ప్రభుత్వం ఇస్తానన్న వేతనం రూ. 3వేలు ఇంతవరకు చెల్లించలేదని, వెంటనే ఇవ్వాలన్నారు. పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, కోడిగుడ్డుకు అదనపు బడ్జెట్ చెల్లించాలని, ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 8ప్రకారం వేతనాలు ఏరియర్స్ చెల్లించాలని, మధ్యాహ్నం భోజనాన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పరాదని, గ్యాస్ సబ్సిడిపై ఇవ్వాలని, అక్రమ తొలగింపులు చేపట్టవద్దన్నారు. రాజకీయ అధికారుల వేధింపులు అరికట్టాలని, వంట షెడ్డు, పాత్రలు వంటి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ప్రమాదభీమా, పీఎఫ్ఈఎస్ఐ గ్రాట్యూటీ సౌకర్యాలు ఇవ్వాలని, దీనికి సమాన వేతనం ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ నిర్ణయించాలని, ఏలాంటి షరతులు లేకుండా బ్యాంకు రుణాలు ఇవ్వాలని డిమాండ్లతో 28 నుంచి సమ్మె జరుగుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మధ్యాహ్నం భోజన కార్మికులు సమస్యలు పరిష్కరించాలని నరేంద్ర డిమాండ్ చేశారు. సమ్మె నోటిసు సమర్పించిన వారిలో మధ్యాహ్నం భోజన వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి మేదరి మంగతాయి, ఉపాధ్యక్షురాలు విక్టోరియా తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవ కమిటీలకు రూ. 15వేలు వితరణ

**కారేపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :**
గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని మాదారంలో నెలకొల్పిన గణపతి విగ్రహాలను మంగళవారం ఆదివాసీ జెఎసి చైర్మన్ పిండేకట్ల యాకన్న దొర దర్శించుకున్నారు. మాదారంలో వివిధ గణేస్ మండపాలలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను సందర్శించిన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గణపతి నవరాత్రి ఉత్సవ కార్యాక్రమానికి తనవంతుగా వివిద కమిటీల నిర్వాహకులకు రూ. 15వేలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గణపతి నవరాత్రులు



సందర్భంగా కులమత బేధం లేకుండా అందరూ కలిసి తమ వంతు సహకరాలు అందిస్తూ కార్యక్రమాలలో పాల్గొనడం ఆనందించదగ్గ విషయమన్నారు. వినాయక నిమజ్జన సమయంలో తగు జాగ్రత్తలు తప్పకుండా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదారం గ్రామ సర్పంచ్ నరేష్‌కుమార్, ఉప సర్పంచ్ భాగం వెంకట అప్పారావు, కుర్ర శ్రీనివాసరావు, కాసాని లక్ష్మీనారాయణ, ఎస్‌కె బందేల్లి, బట్టు నర్సయ్య, కిలారి అప్పారావు, బట్టు సంగయ్య, ఎర్రయ్య, నర్సింహారావు, పోతనబోయిన రవి, పోతనబోయిన రామకోటి, సహదేవ్, దుప్పటి గోవిందు, రాయల సత్యనారాయణ, రాయపాటి రామకృష్ణ, కోటయ్య, బానోత్ సైదులు, కిషన్, కల్తీ రవి, పోతనబోయిన సుధాకర్, అజ్మీర కిషన్, జర్పుల వినోద్, గణేష్, మనోజ్, బట్టు నవీన్, లోకేష్, రావుల గోపి, నల్లారి కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ ఆశయాల స్ఫూర్తిగా ముందుకు సాగాలి....

**కారేపల్లి, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త :**
ఆనాటి సాయుధ రైతాంగ పోరాటంలో వీరనారి ఐలమ్మ చూపిన పోరాటపఠిమను తీసుకొని ఆమె ఆశయాల స్ఫూర్తిగా ముందుకు సాగాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ కొనియాడారు. చాకలి ఐలమ్మ 126వ జయంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జూపెల్లి కృష్ణ, ఉమాశంకర్, ఎంపీపీ శకుంతలతో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉమా శంకర్ మాట్లాడుతూ.... చాకలి ఐలమ్మ పేదల కోసం కష్టపడిందని భూస్వాములపై దాడి చేసిందని భూ స్వాములు ఎన్నో అవమానాలు చేసినప్పటికి వాటిని ఎదుర్కొని ధైర్యంగా నిలబడిందన్నారు. చాకలి ఐలమ్మకు ఎంతో మంది స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ ఉద్యమకారులు



బాసటగా నిలిచారని పేదల ధాన్యాన్ని భూస్వాములు కల్లాలపైనే దౌర్జన్యంగా దోచుకుంటుంటే ఎదురొడ్డి నిలబడి పేదలకు న్యాయం చేసిందన్నారు. ఐలమ్మ రజక కులంలో జన్మించినప్పటికి అన్ని వర్గాల వారి కోసం పోరాటం చేసిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నాగరికత నెర్పే కులవృత్తులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు. ఐలమ్మ స్ఫూర్తిగానే తెలంగాణ వచ్చిందని తెలిపారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కావాలని అసెంబ్లీలో తీర్మానం చేసిన రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. చట్టసభల్లో మహిళలకు ఉద్యోగ, విద్యా అవకాశాలతో పాటు, రాజకీయంగా ఎదగుతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇక నుండి ప్రతి ఏటా రాష్ట్ర వేడుకగా అధికారికంగా నిర్వహించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, దిశ కమిటీ సభ్యులు సర్పంచ్ బానోత్ కుమార్, సర్పంచ్ మాలోత్ కిషోర్, కో ఆప్షన్ ఎండి హనీఫ్, సొసైటీ డైరెక్టర్ మర్సకట్ల రోశయ్య, దేగల ఉపేందర్, నాయకులు బత్తుల శ్రీనివాస్, జూపల్లి కృష్ణ, షేక్ శంషుద్దీన్, అదేర్ల రామారావు, మండల సోషల్ మీడియా కన్వీనర్ భూక్యా రాంకిషోర్ నాయక్, యూత్ నాయకులు గుగులోత్ హారు, కల్తీ అరుణ్‌కుమార్, నాయకులు, కార్యాలయం ఇన్‌చార్జ్ తొగరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 5 నుండి సెకండ్ ఏఎన్ఎంల నిరవధిక సమ్మె



**కారేపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :**
వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న 2వ ఏఎన్ఎం అక్టోంబర్ 5వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు మంగళవారం మండల తహాశీల్దార్ సురేష్ కుమార్, వైద్యాధికారునికి సమ్మె నోటీసులను అందజేశారు. సెకండ్ ఏఎన్ఎంలను బేషరతుగా రెగ్యులర్ చేయాలని కోరుతూ గత నెల 16 నుండి సెప్టెంబర్ 3వ తేదీ వరకు నిరవధిక సమ్మెను నిర్వహించడం జరిగిందన్నారు. మేము బే షరతుగా రెగ్యులరేషన్ కొరకు పోరాటం చేస్తే ప్రభుత్వం దానిని ఒప్పుకోకపోగా 100శాతం గ్రాస్ శాలరీతో పాటు మరో 17డిమాండ్స్‌ను పరిశీలించడానికి ఒక త్రీ సభ్య కమిటీ వెస్తామని, తెలిపినట్లు చెప్పారు. అయితే 15రోజుల లోపల మాకు రావాల్సిన పీఆర్పీ బకాయిలతో పాటు సమ్మె కాలానికి సంబంధించిన జీతాన్ని చెల్లిస్తామని హామీ ఇచ్చిన త్రీ సభ్య కమిటీ వేశారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మేము సెప్టెంబర్ 4వ తేదీన జాయిన్ అయినా మాకు ఇచ్చిన హామీలలో ఏ ఒక్క హామీని నెరవేరలేదని చివరికి కమిటీ వేసి దాదాపు నెల రోజులు కావస్తున్న ఆ కమిటీ ఒక్కసారి కూడా సమావేవం జరగలేదని, తప్పని పరిస్దితి అక్టోబర్ 5వ తేదీ నుండి సమ్మెకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు నాగమణి, పుష్పకల్పనా, సునీత, మంగతాయారు, లీలాబాయి, చంద్రకళ, రాధా, విజయలోక్ష్మి, ఎం నాగమణి, విజయకుమారి, అనిత, కోటమ్మ తదతరులు పాల్గొన్నారు.

# వారబంధి ఎత్తివేసి చివరి భూములకు నిరంతరాయంగా నీటి సరఫరా చేయాలి

**వైరా, సెప్టెంబర్26, ప్రబాతవార్త:**
వైరా రిజర్వాయర్ ఆయకట్టు క్రింద వారబంధి ఎత్తివేసి నిరంతరాయంగా చివరి ఆయకట్టు భూములకు నిర్భందించి పంటలు ఎండిపోకుండా కాపాడాలని సిపిఐ వైరా నియోజకవర్గ కార్యదర్శి యర్రబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం వైరా తహాశీల్దార్ కార్యాలయంలో పంటలను కాపాడాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం యర్ర బాబు మాట్లాడుతూ రైతులు వరి, పత్తి, మిర్చి పంటలపై ఇప్పటివరకు లక్షల్లో పెట్టుబడి పెట్టారని, వర్షాభావ పరిస్థితుల వలన చాలామంది రైతులు రెండుసార్లు విత్తనాలు వేయాల్సి వచ్చిందని, రైతులకు అధికంగా ఖర్చు వచ్చిందని, ఎరువుల ఖర్చు అధిక పెట్టుబడులు అవుతున్నాయని, రైతులపై భారం పడకఉండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీలు పెంచి గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులు వేసిన పంటలకు చివరి ఆయకట్టు వరకు వారబంధిని ఎత్తివేసి నిరంతరాయంగా నీరు విడుదల చేసి పంటలు పండేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు, రైతు సంఘం



నాయకులు బండారుపల్లి ముత్తయ్య, కొండా రామకృష్ణ, మండల కార్యదర్శి గారపాటి అశోక్, షేక్ షరీఫ్, సూర్యదేవర శ్రీమంతు తదితరులు పాల్గొన్నారు.

# వేంసూరు మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎంపీ పార్థసారథిరెడ్డి

## రూ. 50 కోట్లు విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



**సత్తుపల్లి, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త):** నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త, హెటిరో డ్రగ్ అధినేత, రాజ్య సభ సభ్యులు డా. బండి పార్థసారథి రెడ్డి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యతో కలిసి రూ. 50 కోట్లు విలువైన పనులకు మంగళవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మండలంలో ఈ దిగువ తెలిపిన గ్రామాలలో ఎస్సీ కమ్యూనిటీ హాల్స్,సీసీ రోడ్లు, బీటి రోడ్లు, సైడ్ డ్రైన్స్ తదితరవి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు వెళ్లినటువంటి రాజ్య సభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డికి మరియు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలకు ఆయా గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున మేళా తాళాలతో, బాణా సంచా కాలుస్తూ వారికి స్వాగతం పలికారు.ఓ పక్క వర్షం పడుతున్న ప్పటికీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఆయా గ్రామాలకు చెందిన మహిళలు బతుకమ్మలతో కోలాట నృత్య ప్రదర్శనలతో పూలు జల్లుతూ వారికి ఘన స్వాగతం పలికారు. మండలంలో ముందుగా దుద్దిపూడి గ్రామం నుండి ప్రారంభమైన ఎంపి, ఎమ్మెల్యేల పర్యటన భరణిపాడు, కందుకూరు, వెంకటాపురం, మర్లపాడు, వేంసూరు మీదుగా భీమవరం గ్రామంలో పర్యటించి అభివృద్ధి సంక్షేమ పథకాలు శంకుస్థాపనలను, ప్రారంభోత్సవాలు చేశారు. దిద్దుపూడి గ్రామంలో రూ. 25 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్, రూ. 23 లక్షలతో సీసీ రోడ్లు, కందుకూరులో రూ. 40 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాలు, ఇదే గ్రామంలో ఎస్సీ కాలనీలో రూ. 30 లక్షలతో సీసీ, రోడ్లు, సైడ్ డ్రైన్స్, ఎంపి బండి పార్థసారథి రెడ్డి సొంత నిధులు రూ. 51 లక్షలతో సీసీ రోడ్లు, భరణిపాడులో రూ. 20 లక్షలతో సీసీ రోడ్లు, వెంకటాపురంలో రూ. 25 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాలు, 55 లక్షలతో సీసీ రోడ్లు, రైతు వేదిక రూ. 22 లక్షలతో, రూ. 16 లక్షలతో పల్లె దవాఖాణా, మర్లపాడు గ్రామంలో రూ. 25 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాలు, రూ. 45 లక్షలతో సీసీ రోడ్లు, రూ. 4 కోట్లతో బీటి రోడ్లు, వేంసూరులో రూ. 25 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాలు, రూ. 75 లక్షలతో ముస్లీం షాదీఖానా, రూ. 1 కోటి 60 లక్షలతో బీటి రోడ్లు, భీమవరంలో రూ. 25 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాలు, రూ. 25 లక్షలతో సీసీ రోడ్లను మరియు మర్లపాడు నుండి వయా భీమవరం మీదుగా సదాశివునిపాలెం వరకు రూ. 27 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్లకు రాజ్య సభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, డీసిసిబి డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, వైస్ ఎంపిపి దొడ్డా శ్రీలక్ష్మీ, కల్లూరు ఏసిపి బొజ్జా రామానుజం, రూరల్ సీఐ సీహెచ్. హనోక్, ఆర్ అండ్ బి ఇఇ హేమలత, డిఇ , జేఇలు రమేష్ కుమార్, ప్రకాష్, తహసీల్దార్ రాజు, ఎండివో రమేష్, ఆర్డబ్ల్యూస్ జేఇ విజయలక్ష్మీ, పంచాయితీ రాజ్ ఏఇ వాసు, ఆయా గ్రామాల సర్పంచ్లు కె. రాజ్యలక్ష్మీ, ఎం. సునిత, బూరుగు నాగేశ్వరరావు, పాల వెంకట రెడ్డి, మందపాటి వేణుగోపాల్ రెడ్డి, ఎండి. ఫయజుద్దీన్, జి. మౌనిక పాల్గొన్నారు.

# కందుకూరు గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా



**జన్మనిచ్చిన పురిటిగడ్డ రుణం తీర్చుకుంటా :**

**సత్తుపల్లి, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త):** జన్మనిచ్చిన పురిటిగడ్డ కందుకూరు గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి నియోజకవర్గంలోని అభివృద్ధి చెందిన గ్రామంగా తీర్చి దిద్ది జన్మనిచ్చిన గడ్డ రుణం తీర్చుకుంటానని కందుకూరు వాస్తవ్యులు, ప్రముఖ పారిశ్రామిక వేత్త, రాజ్య సభ సభ్యులు డా. బండి పార్థ సారథిరెడ్డి అన్నారు. మండలంలో రూ. 50 కోట్ల విలువైన అభివృద్ధి సంక్షేమ పథకాలకు మంగళవారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యతో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను చేశారు. కందుకూరులో ఎస్సీ కాలనీలో రూ. 80 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాలు, సీసీ రోడ్లుకు శంకుస్థాపనలు చేసిన అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎంపి పార్థసారథి రెడ్డి పై విధంగా అన్నారు. ఈ ఎస్సీ కాలనీలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకుగాను ఎమ్మెల్యే సండ్ర కోరిక మేరకు నా సొంత నిధులు రూ. 50 లక్షలతో సీసీ రోడ్లు ఏర్పాటు చేయతలపెట్టినట్లు అన్నారు. ఈ ఎస్సీ కాలనీలో మీకు కావాల్సినటువంటి పనులు చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని, మీరంతా ఏకతాటిగా ఉండాలని, వచ్చే 50 ఏళ్లలో ఈ కాలనీలో అమెరికా సిటీని తలదన్నే విధంగా తీర్చి దిద్దుతాననిఈ సందర్భంగా పార్థసారథిరెడ్డి కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ప్రజల మధ్యే ఉంటూ ప్రజల కోసం పని చేస్తున్న మీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని, మీరు కూడా ఆయనకు అండదండగా ఉండాలని ఈ సందర్భంగా ప్రజలను ఆయన కోరారు. సీఎం కేసీఆర్ మొదటిలో నాకు ఎంపి పదవి ఇచ్చిన తరువాత మొదటిద సారిగా తాను పుట్టిన పెరిగిన కందుకూరు గ్రామానికి వచ్చి తన ఐదేళ్ల ఎంపీ పదవి కాలంలోపులో అభివృద్ధి చేస్తానని హామీ ఇవ్వాలని అనుకున్నానని దీనిలో భాగంగా ఈ గ్రామాన్ని తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిలో మోడల్ గ్రామంగా తీర్చి దిద్దుతానని అన్నారు. ఇలాంటి మంచి పనులు చేయడానికే నాకు సీఎం కేసీఆర్ నాకు ఈ ఎంపి పదవి ఇచ్చారని, మాలాగే మీరు కూడా చదువుకొని మంచి పేరు తెచ్చుకోవాని యువతకు సూచించారు. 108 కి ఫోన్ చేసే వెంటనే ఎలా వస్తుందో మీ ఎమ్మెల్యే సండ్ర పిలిస్తే అలా మీ ముందుకు వస్తున్నాడని, ఇలాంటి మంచి ఎమ్మెల్యేకు తాను ఎప్పుడు అండగా ఉంటానని అలాగే మీరు కూడా ఆయనకు అండగా ఉండాలని పార్థసారథిరెడ్డి కోరారు. మంచి వ్యక్తులను ఎన్నుకోని మంచి పనులు చేయించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇప్పటికే తన స్వగ్రామంలో రూ. 3 కోట్లు వెచ్చించి జూనియర్ కళాశాల నిర్మిస్తున్నానని, ఈ కళాశాల అమెరికాను తలదన్నేలా నా మాతృమూర్తి బండి సోమ కాంతమ్మ పేరుతో అన్ని హంగులతో కళాశాల నిర్మిస్తున్నానని, ఈ పనులు కూడా పూర్తి కావొచ్చాయని, త్వరలోనే మీకు అంకితం చేస్తానని ఈసందర్భంగా ఆయన అన్నారు. నాలాగా మీ బిడ్డలను చదివించి మంచి స్థాయిలో ఉండేలా మీకు అందుబాటులో ఈ కళాశాలను మీకోసం ఏర్పాటు చేయిస్తున్నాని అన్నారు., ఈ ఏడారి ప్రాంతంగా ఉన్నటువంటి ఈ మండలాన్ని సస్యశ్యామలం చేయాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ రూ. 25 కోట్లతో సీతారామ ప్రాజెక్టు డిజైన్ చేశారని, ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో ఏడున్నర ఎ కరాలకు సాగునీరు అందే విధంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎంపిపార్థసారథి రెడ్డి అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో రూ. 15 కోట్లతో 90 ఎస్సీ కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తున్నామని, ఇవన్నీ త్వరలో పూర్తయ్యే విధంగా చర్యలు చేపతామని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పాలకులు పేదల గురించి పట్టించుకున్న దాఖలాల్లేవని నేడు 4 ముఠాలుగా ఏర్పడి ఎన్నికలు వచ్చే సమయానికి బూటకపు కరపత్రాలతో మీ ముందుకు వస్తున్నారని ప్రజలు గమనించాలని ఎమ్మెల్యే సండ్ర సూచించారు. అభివృద్ధి పనులు చేస్తున్నటువంటి సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి, మీ మధ్యే ఉంటూ పనులు చేస్తున్న నన్ను ఆశీర్వదించి నాలుగోసారి గెలిపించాలని ఎమ్మెల్యే సండ్ర కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పగుట్ల వెంకటేశ్వరరావు, డిసిసిబి డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, వైస్ ఎంపిపి దొడ్డా శ్రీలక్ష్మీ, సర్పంచ్ బూరుగు నాగేశ్వరరావు, తహసీల్దార్ రాజు, ఎండిఓ రమేష్,, ఏసిపి రామానుజం, సిఐ సీహెచ్. హనోక్, ఆర్డబ్ల్యూఎస్ జేఇ విజయలక్ష్మీ, మండలపార్టీ ప్రె సిడెంట్ పాల వెంకటరెడ్డి, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.




## దివ్యాంగుడికి ట్రై సైకిల్ వితరణ




**పెనుబల్లి, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త)** నడవలేని స్థితిలో ఇబ్బంది పడుతున్న దివ్యాంగుడికి ట్రై సైకిల్ను మంగళవారం వితరణగా అందజేశారు. మండల పరిధిలోని పాత కారాయిగూడెం గ్రామానికి చెందిన గంపా సోమయ్యకు పుట్టుకతోనే రెండు కాళ్ళు పనిచేయకపోవడంతో ఎక్కడికైనా వెళ్ళాలంటే ఇబ్బంది పడుతున్నాడని మండల సిపిఎం ప్రధాన కార్యదర్శి గాయం తిరుపతిరావు ద్వారా తెలుసుకున్న జోనేబోయిన చారిటబుల్ ట్రస్ట్ నుండి జోనేబోయిన అన్నపూర్ణ ఆ దివ్యాంగుడికి రూ. 10 వేలు విలువైన ట్రై సైకిల్ను పెనుబల్లి మండల కేంద్రంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గద్దె వెంకటేశ్వరరావు, కమలాకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**పెనుబల్లి, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త)** వీర వనిత చాకలి ఐలమ్మ 128వ జయంతి వేడుకలను మంగళవారం



పెనుబల్లి మండలంలో ఘనంగా జరుపుకున్నారు. మహాజన సోషలిస్ పార్టీ పెనుబల్లి మండల ఇంఛార్జి కోట ప్రసాద్ మాదిగ ఆధ్వర్యంలో పెనుబల్లి మండల కేంద్రంలో జరిగిన 128వ జయంతి కార్యక్రమంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాజన సోషలిస్ట్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కొలికపోగు వెంకటేశ్వరరావు మాదిగ మాట్లాడుతూ దౌర్జన్యాలకు, అణచివేతకు, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా సమరశంఖం పూరించి, ఆనాటి దొరల గుండెల్లో బడబాగ్ని రగిలించిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి సీనియర్ నాయకులు జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు మాదిగ, తుంగా వెంకటేశ్వరరావు మాదిగ, బిసి సంఘం నేత పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## 28 నుండి మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మె

**పెనుబల్లి రూరల్, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త):** ఈనెల 28వ తేదీ నుండి మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మెలోకి వెళ్తున్నట్లు ఎంఈవో వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు చెలమాల విఠల్రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన వేతనాన్ని తక్షణమే విడుదల చేయాలని, 9, 10 వ తరగతుల విద్యార్థులకు సబంధించిన బిల్లులను తక్షణమే తెలియజేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, కోడిగుడ్డుకు బడ్జెట్లో రేట్లు పెంచాలని, పెండింగ్ బిల్లులు, వేతనాలు తక్షణమే ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ప్రాథమిక సంఘం మండల అధ్యక్షులు గాయం తిరుపతిరావు, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు డి.ధనలక్ష్మీ, శామల నేలమ, కె. మాణిక్యం, గడిదేవపల్లి లక్ష్మీ, రాధ, ఉష తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కాంగ్రెస్‌కు భారీ షాక్



**ముదిగొండ, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త) :**
కాంగ్రెస్ పార్టీ నుండి మంగళవారం జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు సమక్షంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. బాణాపురం గ్రామానికి చెందిన సీనియర్ నేతలు కాంగ్రెస్ పార్టీ నుంచి



పలు కుటుంబాలు (మర్రి నాగేశ్వరరావు తండ్రి సైదులు, మర్రి రాజబాబు, మర్రి నాగేశ్వరరావు, తల్లి కోటేశ్వరమ్మ)లు మంగళవారం జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్‌ఛార్జి లింగాల కమల్‌రాజు, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండ్ల నామ, బాణాపురం మాజీ ఎంపీటీసీ, మధిర డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్ పచ్చా సీతారామయ్య, బాణాపురం గ్రామ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుడిద మాధవరావు, గ్రామ నాయకులు నెల్లూరి హన్మంతరావు, నెల్లూరి నర్సింహారావు, చిరుమర్రి డీసీసీబీ డైరెక్టర్ వేమూల శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తుల వీరారెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల నాయకులు పాల్గొన్నారు.

## కామేపల్లి పీహెచ్‌సీని సందర్శించిన డిప్యూటీ డీఎంహెచ్‌వో

### ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కామేపల్లి, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త) :**
కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో,పివో ఎంహెచ్ఎన్ డాక్టర్ బి.సైదులు మంగళవారం సందర్శించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం అమలును క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు.మహిళలు ఆరోగ్య మహిళ కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అదే విధంగా వైద్యశాల నిర్వహణ,సిబ్బంది పనితీరు,ప్రగతి నివేదికలను, రికార్డులు,రిజిష్టర్లను కూడా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ చందన, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## రెవెన్యూ ఇన్స్పెక్టర్లు లేక అవస్థలు

**కామేపల్లి, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త):**
కామేపల్లి మండలంలో రెవిన్యూ ఇన్స్‌పెక్టర్లు లేక విద్యార్థులు, రైతులు, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.కామేపల్లి తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఇరువురు రెవిన్యూ ఇన్స్‌పెక్టర్లలో ఒకరు బదిలీ కావటం, మరొకరు సస్పెన్షన్‌కు గురి కావడం జరిగింది.దీంతో 2పోస్టులు కూడా ఖాళీగానే ఉండిపోయాయి.ఇరువురు లేకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయంను సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు పరిశీలించి తక్షణమే రెవిన్యూ ఇన్స్‌పెక్టర్లను నియమించి ఇబ్బందులను తొలగించాలని విద్యార్థులు, రైతులు, మండల వాసులు మంగళవారం డిమాండ్ చేశారు.లేని యెడల ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

## మండల స్థాయి క్రీడా పోటీలు



**ముదిగొండ, సెప్టెంబర్ 26,(ప్రభాతవార్త) :**
మండల క్రీడల చాంపియన్ బాణాపురం పాఠశాల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ముదిగొండ మండల స్థాయి క్రీడల పోటీలు స్థానిక మేడేపల్లిలో గత 3రోజులుగా నిర్వహించారు. ఈ పోటీల్లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాణాపురం విద్యార్థులు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడల్లో పాల్గొని అత్యంత ప్రతిభ చూపి 7విభాగాల్లో పథకాలు సాధించి ముదిగొండ మండల క్రీడల ఛాంపియన్స్‌గా నిలవడం జరిగింది. మండల స్థాయి క్రీడా పోటీల్లో మంచి ప్రతిభ చూపిన 25మంది జోనల్ లెవెల్ (ముదిగొండ అండ్ ఖమ్మం రూరల్ మండల్స్)కు ఎంపికైనారు. జోనల్ లెవెల్‌లో ఖో ఖో, వాలీబాల్‌లో పతకాలు సాధించారు. జోనల్ లెవెల్‌లో మంచి ప్రతిభ చూపిన 20మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు మండల క్రీడల చాంపియన్స్‌గా వరుసగా 3వసారి 2018, 2019, 2023, 2020, 2021, 2022 సంవత్సరాలలో కరోనా వలన క్రీడలు నిర్వహించలేదు. నిలిచిన సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి, గ్రామ సర్పంచ్ రమాలక్ష్మారెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ సామేలు, పీఈటీ శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో కూడా మరిన్ని మంచి విజయాలు సాధించి పాఠశాలకు గ్రామానికి మరింత మంచి పేరు తీసుకురావాలని వారు విద్యార్థులను ఆకాంక్షించారు.

## ఐలమ్మ పోరాట స్ఫూర్తి యువతకు ఆదర్శం



**ముదిగొండ, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త) :**
తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ముందుకు వెళ్ళాలని ఎంపీపీ సామినేని హరిప్రసాద్ నేటి యువతకు పిలుపునిచ్చారు. 128వ జయంతి మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వైస్ ఎంపీపీ దామోదర్, ఈవోఆర్డీ పి సూర్యనారాయణ, బంకా మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి ప్రసాద్ రెడ్డికి చావా అపూర్వ స్వాగతం

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త) :**
తిరుమలాయపాలెం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉన్న గణేష్ ఉత్సవాల కమిటీ సభ్యులకు పూజా సామాగ్రి కొరకు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అందిస్తున్న రూ. 5వేలు విరాళాన్ని ఇవ్వడానికి వస్తున్న పొంగులేటి ప్రసాద్‌రెడ్డికి చావా శివరామకృష్ణకి గ్రామాల్లో ప్రజలు విపరీతమైన ఆదరణ చూపిస్తూ పార్టీలకు అతీతంగా అపూర్వ స్వాగతం పలుకుతున్నారు.ఈ సందర్భంగా పాలేరు డివిజన్ కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ మాట్లాడుతూ.... తమ అభిమాన నాయకుడు పొంగులేటి శ్రీనన్న అందిస్తున్న ప్రోత్సాహం కంటే ఆయన పాలేరు నుంచి కాంగ్రెస్ తరుపున పోటీ చేస్తారని సమాచారంతో న రవజలు ఎంతో ఆనందంతో ఉత్సాహంగా ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. ఇదే ఉత్సాహంతో ఆలేరులో పొంగులేటి శ్రీనన్న భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. మళ్ళీ వచ్చే ఏడాది నూతన కాంగ్రెస్ ప్రభుత్వంలో వినాయకుడు ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుపుకుంటామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మరో 2నెలల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కార్యకర్తలు, అభిమానులు, అందరూ శక్తివంచన లేకుండా అహర్నిశలు కృషి శ్రీనన్నను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామసహాయం నరేష్‌రెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు కమిటీ సభ్యులు తదిరులు పాల్గొన్నారు.




## చాకలి ఐలమ్మ పోరాటస్ఫూర్తి ఆదర్శం కావాలి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త):**
చాకలి ఐలమ్మ పోరాటస్ఫూర్తి యువతకు ఆదర్శం కావాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ పిలుపు నిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ 128వ జయంతి వేడుకలు మంగళవారం నేలకొండపల్లి నందు బిసి జేఏసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పెట్రోల్‌బంక్ సెంటర్‌లోని చాకలి ఐలమ్మ విగ్రహంకు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, బిసి జేఏసి పాలేరు నియోజకవర్గం అధ్యక్షుడు, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్, మండల సిపిఐ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. చాకలి ఐలమ్మ ఉద్యమ పోరాటాన్ని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్, మండల బిజెపి నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, కాకంగి వెంకటేశ్వర్లు, బిసి జేఏసి నాయకులు దేవరశెట్టి రాము, అన్నవరపు రాములు, తోగిటి నాగచారి, తుదిమళ్ళ ఉపేంద్రాచారి, పిట్టల సూరిబాబు, కందరబోయిన గోపి, రామకృష్ణచారి తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీలు విడుదల చేయకపోతే కలెక్టరేట్ ముట్టడిస్తాం



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త):**
2021 ఆర్థిక సంవత్సరంలో దళితులకు ప్రభుత్వం మంజూర్ చేయాల్సిన ఎస్సీ కార్పోరేషన్ సబ్సిడీ రుణాలను తక్షణమే విడుదల చేయాలని లేనియెడల జిల్లా కలెక్టరేట్ ముట్టడి చేస్తామని కేవిపిఎస్ రాష్ట్ర నాయకుడు పాపెట్ల సత్యనారాయణ హెచ్చరించారు. అక్టోబర్ 4వ తేదిన నేలకొండపల్లిలో జరుగనున్న కేవిపిఎస్ మండల సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ కేవిపిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం సుర్దేపల్లి, రామయచంద్రాపురం, పైనంపల్లి, నేలకొండపల్లి గ్రామాలలో ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాలలో పాపెట్ల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకంను వర్తింప చేయాలని, దళితవాడలలో కనీస మౌలిక వసతులను కల్పించాలని, అర్హులైన వారందరికి ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు, రేషన్‌కార్డులు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కేవిపిఎస్ మండల నాయకులు పొట్టపింజర స్టాలిన్, నరేష్, గీతకార్మిక సంఘం నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు, నాయకులు ప్రశాంత్, మల్లికార్జునరావు, పుల్లయ్య, దావీదు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాటాన్ని అగ్నికణం ఐలమ్మ

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త):**
తెలంగాణ సాయుధ పోరాటాన్ని రగిల్చిన అగ్నికణం పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ ఆలేటి పరంజ్యోతి అన్నారు. మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు చరిత్ర విభాగం, మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ చిత్రపటంకు కళాశాల ప్రిన్స్‌పాల్ ఆలేటి పరంజ్యోతి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్‌ప్రిన్స్‌పాల్ ఎన్.మాధవరావు, చరిత్ర అధ్యాపకులు ఆర్.వెంకట్రాజం, మహిళా సాధికారత విభాగం కన్వీనర్ మాధవి, అధ్యాపకులు జానకిరామారావు, కవిత, సిహెచ్ శ్రీనివాస్, ఆర్.కోటమ్మ, డాక్టర్ నాగేశ్వరరావు, అనిత, వాణీ, కోటేశ్వరరావు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కోసం

# సమిష్టిగా పోరాడుదాం

- ప్రజలు, ప్రభుత్వ వారధుల పట్ల వివక్షత వీడాలి
- అర్హులైన జర్నలిస్టులకు తక్షణమే ఇంటి స్థలాలు మంజూరు చేయాలి
- దశలవారీ ఆందోళనలకు జర్నలిస్టులు సిద్ధం కావాలి
- ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు జర్నలిస్టులకు అండగా ఉంటాం
- రౌండ్ టేబుల్ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని



**కొత్తగూడెం, సెప్టెంబర్ 26 – ప్రభాతవార్త:** ప్రభుత్వానికి, ప్రజలకు వారధులుగా పనిచేస్తున్న జర్నలిస్టుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ఏండ్లు గడుస్తున్నా జర్నలిస్టులకు నీడ కల్పించలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేసి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో శేషగిరిభవన్‌లో మంగళవారం జరిగిన వామపక్షాలు, విపక్ష పార్టీలు, జర్నలిస్టు సంఘాలు, ప్రజా సామాజిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ ప్రతీ వేదికపై జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేస్తామని హామీలు గుప్పిసూనత మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. ఇటీవల జిల్లా పర్యటన సందర్భంగా ఇక్కడి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నా అతీగతీ లేకుండా పోయిందని అన్నారు. జర్నలిస్టులతో పనిలేకుండా పత్రికలు, ఛానళ్ల యాజమాన్యాలను గుప్పిట్లో పెట్టుకుంటే సరిపోతుందంటే ఆలోచనలో కేసీఆర్ ఉండటం వల్లే వారి సమస్యల పట్ల స్పందించడం లేదని అన్నారు. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు అన్నవరపు సత్యనారాయణ, ఎన్‌డీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అవునూరి మధు మాట్లాడుతూ... జర్నలిస్టుల పక్షాన ఎమ్మెల్యేలు, ఎంపీలు కేసీఆర్‌ను నిలదీసే దమ్ము ధైర్యం లేకపోవడం వల్లే జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యకు పరిష్కారం లబించడం లేదని అన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాలుగా జర్నలిస్టులను మభ్యపెడుతూ కాలం వెళ్లదీస్తున్నారని, చిత్తశుద్ధితో స్థలాలు ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదని స్పష్టమవుతోందన్నారు. కొత్తగూడెం పట్టణంలో ప్రభుత్వ స్థలాలు అందుబాటులో ఉన్నప్పటికీ మంజూరు చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని జర్నలిస్టులు పేదవారు కాదా అని ప్రశ్నించారు. ఈ పరిస్థితిలో సమిష్టి పోరాటాలే శరణ్యమని, జర్నలిస్టుల పక్షాన ప్రభుత్వం పోరాడేందుకు వామపక్షాలు, విపక్షాలుగా సిద్దంగా ఉన్నామని, ఉద్యమ బాధ్యతను తామే మోస్తామని పునరుద్ఘాటించారు. మరోసారి సమావేశమై పోరాట కార్యాచరణను రూపొందించి ప్రత్యేక ఆందోళనలకు పూనుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ, ప్రజా సంఘాల జిల్లా నాయకులు బందెల నర్సయ్య, గుత్తుల సత్యనారాయణ, వై.శ్రీనివాసరెడ్డి, సలిగంటి శ్రీనివాస్, గుత్తుల సత్యనారాయణ, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, లిక్కి బాలరాజు, నునావత్ గోవిందు, ఫహీం, రత్నకుమారి, గోనే మణి, బోయిన విజయకుమార్, మాచర్ల శ్రీనివాస్, సత్యనారాయణ చారీ, గోనె సురేష్, షమీమం, విజయలక్ష్మి, జర్నలిస్టు సంఘాల నాయకులు ఇమంది ఉదయ్‌కుమార్, జి.వెంకటేశ్వర్లు, సూరి, శివకుమారస్వామి, కుమార్, దశరథ్, అప్పారావు, సుధాకర్‌రావు, కిరణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.




## అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించండి

- రోల్ అబ్జర్వర్ బాల మాయాదేవి



**కొత్తగూడెం, సెప్టెంబర్ 26 – ప్రభాతవార్త:** రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించడం, నకిలీ ఓట్లు లేని ఓటరు జాబితా రూపకల్పనకు అధికారులు కృషి చేయాలని రోల్ అబ్జర్ బాలమాయాదేవి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓటరు జాబితా రూపకల్పనపై నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు, స్వీప్ నోడల్ అధికారి, తహసీల్దార్లతో ఆమె సమీక్షించారు. జిల్లాలో 18 నుంచి 19 సంవత్సరాల వయస్సు కలిగిన 21,194 మంది నూతన ఓటర్లుగా నమోదు చేసుకున్నారని, యుక్త వయస్సు యువతీ యువకులు నూతన ఓటరుగా నమోదుకు జిల్లా కలెక్టర్ ప్రియాంక చేపట్టిన కార్యక్రమాలను ఆమె అభినందించారు. అర్హులైన ప్రతీ ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని చెప్పారు. ఓటర్లకు తప్పనిసరిగా ఓటరు గుర్తింపు కార్డు అందే విధంగా చర్యలు తీసుకోవాలని, సెప్టెంబర్ 15 నాటికి ఓటరు జాబితాలో నమోదైన ఓటర్లకు గుర్తింపు కార్డులు అందించాలని అన్నారు. జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, 2023 నాటికి జిల్లా జనాభా నిష్పత్తి ఆధారంగా ఓటరు జాబితా రూపకల్పన కార్యక్రమం చేపట్టామని అన్నారు. ఈ సమావేశంలో పినపాక, అశ్వారావుపేట, కొత్తగూడెం, ఇల్లెందు, భద్రాచలం నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ప్రతీక్ జైన్, రాంబాబు, శిరీష, కాశయ్య, మంగీలాల్, స్వీప్ నోడల్ అధికారి మధుసూధన్ రాజు, డీఆర్వో రవీంద్రనాథ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ప్రసాద్, రంగాప్రసాద్, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి

- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 26 – ప్రభాతవార్త:** గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగించుకొని భద్రాచలం గోదావరి నదికి విగ్రహాల నిమజ్జనానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. వివిధ ప్రాంతాల నుంచి కొత్తగూడెం, పాల్వంచ మీదుగా భద్రాచలం గోదావరి నదిలో గణేష్ నిమజ్జనానికి వెళ్లే వాహనాలకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. నిమజ్జనం కోసం వినాయక విగ్రహాలను మంటపాల నుంచి వీలైనంత త్వరగా బయల్దేరి పోలీసులకు సహకరించాలని కోరారు. గణేష్ శోభాయాత్రలోని వాహనాలు రోడ్డుకు ఒకవైపు వరుసగా ఒక క్రమ పద్ధతిలో వెళ్లాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా రోడ్డుకు అడ్డంగా వాహనాలను నిలపరాదని, డీజేలకు అనుమతి లేదని, సౌండ్ బాక్సులను మాత్రమే వినియోగించాలని, ఎవరైనా డీజేలను వాడితే పోలీసులు అట్టి ఉత్సవ కమిటీలపై కేసు నమోదు చేసి డీజేలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. వినాయక విగ్రహాలను తరలించే వాహనాలను నడిపే డ్రైవర్లు మద్యం సేవించి నడిపితే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. నిమజ్జన ఊరేగింపు సమయాల్లో మదనయం సేవించి సామాన్య ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలిగించరాదని, ఊరేగింపుగా వెళ్లే సమయాల్లో విద్యుత్ షాక్‌లకు గురవకుండా అప్రమత్తంగా ఉండాలని, ఇండ్లకు తాళాలు వేసి వేళ్లే వారు నిఘా నేత్రం 7992123234 నంబర్‌కు వారి పేరు, చిరునామా, లొకేషన్‌ను వాట్సాప్ ద్వారా పంపితే ఆ ప్రాంతాల్లో పోలీస్ గస్తీని పెంచడం జరుగుతుందని అన్నారు.

# ఇటుక బట్టీల్లో బాల కార్మికులు

- విద్యార్థులతో వెట్టిచాకిరి చేయిస్తున్న వ్యాపారులు
- చోద్యం చూస్తున్న అధికారులు



**చంద్రుగొండ, సెప్టెంబర్ 26 – ప్రభాతవార్త:** బాలకార్మిక వ్యవస్థ రోజురోజుకు పెరుగుతూనే ఉందని చెప్పాలి... ఎందుకంటే మారుమూల గ్రామాల్లో నిరుపేద కుటుంబాల్లోని విద్యార్థులు బడి మానేసి కూలీ పనులకు వెళ్తుంటారు... అలా వారి ఆర్థిక ఇబ్బందులను ఆసరా చేసుకొని ఇటుక బట్టీ వ్యాపారస్తులు విద్యార్థులతో వెట్టి చాకిరి చేయిస్తున్నారు. పెద్దవాళ్లైతే ఎక్కువ కూలీ డబ్బులు అయితాయని భావించి మైనర్లతో తక్కువ కూలీలకు ఎక్కువ పనులు చేయించుకుంటున్నారు. చిన్న వాళ్లైతే తాము చెప్పినట్లు పనులు చేస్తారని, తమకు ఎదురు చెప్పరని వారు విద్యార్థులను ఎంచుకొని మరీ వారికి మాయమాటలు చెప్పి కుటుంబ సభ్యులతో ఒప్పించుకొని మరీ ఇటుక బట్టీల్లో రోజంతా తక్కువ కూలీకి పనులు చేయించుకుంటున్నారు. చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం గ్రామ శివారు సీతాయిగూడెం వెళ్లే రోడ్డు వెంట ఉన్న ఇటుక బట్టీల్లో విద్యార్థులతో ట్రాక్టర్లలో ఇటుక లోడింగ్ చేయించుకుంటున్నారు. ఇది ప్రతీ రోజూ జరిగే తంతు. గతకొన్ని నెలల నుంచి పనులు చేస్తున్నట్లు సమాచారం. దీంతో మంగళవారం విద్యార్థులంతా ఇటుక లోడ్ చేస్తున్న సమయంలో ఆళ్లకుంట మహేష్ అనే మైనర్ బాలుడికి తేలుకాటుకు గురి కావడంతో పక్కనే ఉన్న స్నేహితులు హుటాహుటిన దగ్గరలోనే ఉన్న ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి వైద్యం అందించారు. అసలు పని ప్రదేశంలో ఎలాంటి ప్రమాదం జరిగినా అంతగా పసిగట్టలేని, పనిపట్ల సరైన అనుభవం లేని మైనర్ బాలురతో పనులు చేయించడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఒకవేళ విష సర్పాలు కాటు వేసి ప్రాణాపాయం ఏమైనా జరిగి ఉంటే ఏంటని నిలదీస్తున్నారు. మైనర్ బాలురతో పనులు చేయిస్తున్న ఇటుక బట్టీ యజమానులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



